సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
ఆదివారం | 20 అక్టోబర్ 2024 | పేజీలు 10

# సాక్షి దినపత్రికపై పరువు నష్టం దావా

## కోర్టును ఆశ్రయించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని



వివరాలు 8లో

## రేణిగుంట పట్టణ పరిధిలో

# కల్తీ ఫుడ్ దందా..!

**కానరాని ఫుడ్ సేఫ్టీ అధికారులు**
**మామూళ్ల మత్తే అంటున్న ప్రజలు**
**ప్రజారోగ్యం గుల్లవుతున్న పట్టించుకోరా..?**



**హెూటళ్లలో కానరాని ధరల పట్టిక**

**ఆహారంతో అందినకాడికి దండుకోవడమే ధ్యేయం**



**ముడు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతానికి కేంద్ర బిందువైన రేణిగుంట రైల్వే స్టేషన్. ఈ స్టేషన్‌కి నిత్యం వందల సంఖ్యలో రైళ్లు, వేల సంఖ్యలో ప్రయాణికులు వస్తుంటారు, పోతుంటారు. నిత్యం యాత్రికులతో కనపడే ఈ ప్రాంతం కల్తీ ఫుడ్ కలవరపెడుతూ విచ్చలవిడిగా ఆహార కల్తీ దందా రాజ్యమేలుతోంది. రైల్వే స్టేషన్, బస్ స్టాండ్ పట్టణ పరిధిలో ఉన్న కొన్ని హెూటళ్లలో నిషేధిత రసాయనాలు వాడకంతో ప్రజారోగ్యంతో గుల్లవుతోంది. పట్టంలోని బస్టాండ్, రైల్వే స్టేషన్‌కి సమీపంలో ఉన్న కొన్ని హెూటళ్లలో విచ్చలవిడిగా ఆహార కల్తీ దందా రాజ్యమేలుతోంది. రేణిగుంట పట్టణ పరిధిలోని పదుల సంఖ్యలో ఉన్న హెూటళ్ళు తీరు మారుతున్న ప్రజల ఆహారపు అలవాట్లను ఆసరాగా చేసుకుని దోపిడీ చేస్తున్నాయి. ప్రత్యేకించి హెూటళ్ళు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో ఆహార కల్తీ కొనసాగుతోంది. పట్టణ ప్రాంతంలో సుమారు 30 నుండి 50 వరకు భోజన హెూటళ్లు, 100 స్ట్రీట్ ఫుడ్ సెంటర్లు ఉండగా వాటిలో కూడా అనుమతులు తక్కువగా ఉన్నాయంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.**

**రేణిగుంట మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనార్థం తిరుగు ప్రయాణంలో కొందరు రేణిగుంట మీదుగా వెళ్లే రైలులో ప్రయాణం సాగిస్తుంటారు. ఇదే అదునుగా తీసుకుని స్టానిక ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, భోజనహెూటళ్లు, సుచీ శుభ్రత వంటివి పాటించకుండా అపరి శుభ్రంగా వ్యవహరిస్తూ ఇష్టానుసారంగా నాణ్యతలేని ఆహార పదార్థాలు కస్టమర్లకు విక్రయిస్తూ హెూటల్ మితిమీరిపోతున్నాయి. ఒకరకంగా చెప్పాలంటే హెూటల్ నిర్వాహకులు తీరు ప్రజారోగ్యానికి తూట్లు పొడుస్తున్నారు. అంతే కాకుండా రాత్రిలో మిగిలిన ఆహారాన్ని ఫ్రిజ్‌లలో నిల్వ ఉంచి ఉదయం విక్రయిస్తుంటారని విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఇలా చేయడం వల్ల ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతోందని వియోగదారులు మండిపడుతున్నారు. రేణిగుంట బస్టాండ్ సమీపంలో ప్రయాణికులు రద్దీ అధికంగా ఉండడంతో ఇక్కడ హెూటల్ వ్యాపారం బాగా ఊపందుకుంటుంది. ఇదే అదునుగా భావిస్తున్న కొందరు అనుభవంలేని చెఫ్‌లను పెట్టుకొని, పలు హెూటళ్ల నిర్వాహకులు కల్తీ ఆహారంతో ప్రజా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నారు.

**కొన్ని హెూటళ్లకు కానరానిఅనుమతులు..** ఆహార పదార్థాల విక్రయించే హెూటళ్లు, పలు దుకాణాలకు, ఆహార భద్రత అధికారుల నుంచి పలు అనుమతులు పొందాలి. అయితే ఈ అనుమతులకు విరుద్ధంగా కొందరు ఇష్టారాజ్యంగా ఆహార పదార్థాలు అధిక ధరలకు విక్రయిస్తూ హెూటళ్లను ఏర్పాటు చేసుకొని సంపాదనే ధ్యేయంగా నాణ్యతలేని ఆహారా పదార్థాలు విక్రయిస్తూ ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్నారు. రేణిగుంట పట్టణ ప్రాంతంలో ఇంత తంతు జరుగుతున్న హెూటళ్లకు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తుంటే వీటిపై ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి.

**ఆహార విక్రయ, హెూటల్ నిబంధనలు ఇవే...** ఆహార పదార్థాలు విక్రయించే రెస్టారెంట్లకు, భోజనహెూటళ్లకు, దాబాలకు, కర్రీ పాయింట్లకు

మిగతా 2లో

# జిల్లాని అన్ని మున్సిపాల్టీలలో ప్రజలకు మెరుగైన సేవలందించాలి

## కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలోని అన్ని మునిసిపాలిటీలలో ప్రజలకు మెరుగైన సేవలందించాలని, ప్రతి మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణ పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జెసి శభం బన్సల్, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య, తదితర మునిసిపల్ కమిషనర్లతో సమీక్ష నిర్వహించి పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ మునిసిపల్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా పనిచేసి నీటి శుద్ధి ప్లాంట్‌లు, డంపింగ్ యార్డులు, సంపద కేంద్రాలు తదితర వాటికి భూసంబంధిత పెండింగ్ అంశాలను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని, పెండింగ్ ఉన్నవి తమ దృష్టికి తీసుకువస్తే త్వరిత గతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డ్రై వేస్ట్, వెట్ వేస్ట్ సక్రమంగా అమలు కావాలన్నారు. మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో బయో మిథనాల్ ప్లాంట్, సిఅండ్‌డి వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణ జాగ్రత్తగా అప్ర మత్తంగా నిర్వహణ ఉండాలన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో సుయేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ తూకివాకం, ఎస్టీపీ ఫైటోరిడ్ టెక్నాలజీ ప్లాంట్ తదితరాలు అమలు తదితర అంశాలపై మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ వివరించారు. వెంకటగిరి ఈఎల్ఎస్ఆర్ నిర్మాణానికి సంబంధించిన భూ సమస్యపరిష్కారమైందని కమిషనర్ తెలిపారు. అలాగే గూడూరుకు సంబంధించి సబ్‌కలెక్టర్‌తో సమన్వయం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు కలెక్టర్ సూచించారు. పుత్తూరు రెండు ఎస్టీపీలు, ఒక (ఎన్ఎస్‌టి) నేచురల్ సుయెజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, వెంకటగిరి సూళ్లూరుపేట డంపింగ్‌యార్డ్ అంశంపై, శ్రీకాళహస్తి ఎస్టిపి నిర్మాణానికి సంబంధించిన అంశాలను సంబంధిత రెవెన్యూ అధికారులతో సమన్వయం

మిగతా 2లో

# గ్రామాభివృద్ధే... రాష్ట్రాభివృద్ధి

## చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి రూరల్ మండల కార్యాలయంలో ఎంపీడీవో, పంచాయతీ సెక్రటరీలతో మండలంలోని పంచాయతీల అభివృద్ధిపై చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సమీక్ష సమావేశం నిర్వహించారు. పంచాయితీ సెక్రటరీలు బదిలీలు కావడంతో కొత్తగా వచ్చిన వారికి స్థానిక సమస్యలపై అవగాహనతో పాటు అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల కార్యాలయానికి చేరుకున్న ఎమ్మెల్యే సీపీడిఓ సుశీలదేవి, ఎంపిడిఓ కె.రామచంద్ర,అధికారులు, మండల నాయకులు ఆహ్వానం పలికారు. అధికారులు పలు సమస్యలను ఎమ్మెల్యే వివరించారు. తుమ్మలగుంట పంచాయితీలో అనధికారికంగా కేవీఎస్ అకౌంట్‌లు పేరుతో అకౌంట్‌ను నడుపుతున్నట్లు ఎమ్మెల్యేకు అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పంచాయతీ నిధులను పక్కదారి మళ్లించడంతో గ్రామాభివృద్ధిలో పూర్తిగా విఫలమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నారని గ్రామస్థాయిలో అభివృద్ధిచెందితేనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామాల అభివృద్ధికి పంచాయతీ సెక్రటరీలతో మాట్లాడి పలు

మిగతా 2లో



## జిల్లాని అన్ని మున్సిపాల్టీలలో ప్రజలకు మెరుగైన సేవలందించాలి

(మొదటిపేజీ తరువాయి)

చేసుకోవాలని జేసీ పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీలలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా అమలయ్యే విధంగా మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలని, అలాగే ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఏదేని అంతరం ఉంటే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అమృత్ 1.0, ఎఐఐబి మరియు అమృత్ 2.0 కింద భూసేకరణ అంశాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని, స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్ నేపథ్యంలో సంబంధిత మునిసిపల్ స్వర్ణాంధ్ర డాక్యుమెంట్ ఆచరణాత్మకంగా అమలు అయ్యేలా ఉండాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర దిశగా ప్రతి మునిసిపాలిటీ పనితీరు ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఈఈ సుబ్బరాయుడు, శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ గిరికుమార్, సూళ్లూరుపేట మున్సిపల్ కమిషనర్ చిన్నయ్య, నాయుడుపేట కమిషనర్ షేక్ ఫజురుల్లా, గూడూరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కోర్టు కానిస్టేబుళ్లతో ఎస్పీ సమీక్ష సమావేశం

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ శనివారం జిల్లా కోర్టు కానిస్టేబుళ్లు, కోర్ట్ మానిటరింగ్ సిస్టం అధికార సిబ్బందితో స్థానిక పోలీస్ పెరేడ్ మైదానం నందు జిల్లాలోని పెండింగ్ కేసుల స్థితిగతులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కేసు నమోదు చేయడం, ముద్దాయిలను అరెస్టు చేయడం, చార్జ్ షీటు వేయడం.. ఒక ఎత్తు అయితే, కోర్టులో విధివిధానాలను సరిగ్గా పాటించి, కేసును నిరూపణ చేయడంలో కోర్టు కానిస్టేబుళ్లు అయిన మీరు కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తున్నరు. కావున ప్రతి కేసు నిరూపణ చేయుటకు చిత్తశుద్ధితో పనిచేసి బాధితులకు న్యాయం చేయవలసిన మహత్తర బాధ్యత మీదేనన్నారు. నాన్ బెయిలబుల్ వారెంట్స్ పెండింగ్ లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించి, ఎప్పటికప్పుడు సర్వ్ చేయాలన్నారు. ఎన్ఐ యాక్ట్ కేసులపై, పాత పెండింగ్ కేసులపై శ్రద్ధ చూపి, వారెంట్లు సర్వ్ చేయాలన్నారు. సుప్రీం కోర్టు వారి ఆదేశాల మేరకు పాత పెండింగ్ కేసుల విచారణ పూర్తి అయ్యేటట్లు కోర్టు వారికి సూచనల మేరకు పనిచేయలన్నారు. పోలీసుల అలసత్వం వలన కోర్టులో విచారణ పెండింగ్ లేకుండా కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు మానిటరింగ్ సిస్టం వారు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి కేసు నిరూపణ వచ్చే విధంగా దర్యాప్తు అధికారులు సమగ్ర దర్యాప్తు చేసి, కోర్టులో ఛార్జ్ షీట్ ఫైల్ చేస్తే.. ఆ రికార్డులను కోర్టు కానిస్టేబుళ్లు జాగ్రత్త పరచాలన్నారు. కేసు విచారణ సమయంలో సాక్షులు, సాక్షాధారాలు, రికార్డులను కోర్టు కానిస్టేబుళ్లు కోర్టులో పొందుపరచాలన్నారు. దర్యాప్తు అధికారులు కేసు విచారణకు హాజరయ్యేలాగా కోర్టు కానిస్టేబుళ్లు, కోర్ట్ మానిటరింగ్ సిస్టం వారు బాధ్యతాయుతంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని మీ విధులను సమర్థవంతంగా నిర్వర్తించి, కేసులు నిరూపణ చేస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేసి పోలీస్ శాఖ ప్రతిష్టతను ప్రజలలో పెంపొందింపజేయాలని కోర్టు కానిస్టేబుళ్లకు దిశా నిర్దేశం చేశారు. నిజాయితీగా బాగా పని చేసే వారికి రివార్డులు ఇస్తాం.. చట్టాన్ని అతిక్రమించే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకట్రావు పరిపాలన, సిఐలు సుబ్రహ్మణ్యం డిసిఆర్బి, వెంకటప్ప కోర్ట్ మానిటరింగ్ సిస్టం, కోర్టు లైజన్ ఆఫీసర్లు, జిల్లాలోని కోర్టు కానిస్టేబుళ్లు, కోర్ట్ మానిటరింగ్ సిస్టం సిబ్బంది పాల్గొన్నారు.





## గుండె పోటుతో డ్వాక్రా మహిళమృతి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని చారాల గ్రామపంచాయతీ.చారాల యస్సి కాలని కి చెందిన శ్రీరామ మహిళా సంఘసభ్యురాలు బైరుపల్లి రమాదేవి శనివారం మధ్యాహ్నం బట్టలు ఉతికి ఆరేస్తూ అలానే కుప్పకూలిందని వెంటనే 108కు ఫోన్ చేశామని, వారు వచ్చి పరిశీలించి అప్పటికే మరణించినదని 108 సిబ్బంది తెలిపారని ఆమె కుటుంబసభ్యులు తెలిపారు. రమాదేవి అందరితో బాగా కలసిమెలసి ఉండేదని,మృదుబాషి అని గ్రూపు సభ్యులు అందరూ ఆమె మృతదేహం వద్ద కన్నీరు పెట్టుకున్నారు.మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు.ఆవిడ భర్త గణేష్ కూలీనాలీ చేసి జీవనం చేసుకుంటున్నారు. రమాదేవి మృతితో దిక్కుతోచని పరిస్థితులలో ఇంట్లో పెద్దదిక్కును కోల్పోయామన్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే స్థానిక నాయకులు విజయభాస్కర్ రెడ్డి, పంజాణిపల్లి బాబునాయుడు ఆవిడ మృతదేహాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగినది. రమాదేవి డ్వాక్రా గ్రూపు లో ఉంది కాబట్టి ఏవైనా సదుపాయాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళాలని డ్వాక్రా గ్రూపు సభ్యులకు తెలియజేశారు.గ్రూపు సభ్యులు వెంటనే సంఘమిత్ర కు,కమ్యూనిటీ కో ఆర్డినేటర్‌కు, ఏపియం దృష్టికి తీసుకొని వెళ్ళడం జరిగింది. గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.



# రేణిగుంట పట్టణ పరిధిలో కల్తీ ఫుడ్ దందా..!

(మొదటిపేజీ తరువాయి)

రిజిస్ట్రేషన్‌తో పాటు, ఆహార భద్రత అధికారి నుంచి లైసెన్స్ పొందాలి. అధికారులు దాడుల్లో ఆహార విక్రయ కేంద్రాల్లో అనుమతులు లేకపోతే ముందుగా నోటీసులను జారీ చేయాలి. ఆ తర్వాత కూడా అదే తీరు కొనసాగితే ఆ కేంద్రాలను సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేసి జరిమానా విధించాలి. కాని ఇక్కడ ఇలా కాకుండ ఆహార పదార్థాల విక్రయ కేంద్రాలలో దీనికి భిన్నంగా కొనసాగుతుంటే అధికారులకు మాత్రం ఏమి పట్టడంలేనట్లు వ్యవహరిస్తున్నారు.

**ఆహార భద్రత అధికారుల పర్యవేక్షణ కరువు...** పట్టణ పరిధిలో కల్తీ ఆహారం రాజ్యమేలుతోంది నిల్వ ఉంచిన ఆహారాలను విక్రయిస్తూ ప్రజారోగ్యంపై దెబ్బతీస్తున్న విక్రయదారులపై ఇక్కడ అధికారులు చర్యలు శూన్యం అనిపిస్తుంది. కల్తీ ఆహారాలు విక్రయం జరగకుండా తీసుకోవాల్సిన అధికారులే తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుంటే హెూటల్ నిర్వాహకులు రెచ్చిపోతున్నారు. ఆహార భద్రత అధికారులు వారి పరిధిలో నిర్ణీత సంఖ్యలో ప్రజలు ఉపయోగించే నిత్యవసరాల్లో వాటి నాణ్యత ప్రమాణాలను తెలుసుకునేందుకు అప్పుడప్పుడైనా నమూనాలను సేకరించాలి. సేకరించిన నమూనాలను ల్యాబ్‌లకు పంపించి వచ్చిన ఫలితాలు ఆధారంగా విక్రయదారులపై చర్యలు తీసుకోవాలి. అయితే ఈ తీరు ఆచరణలో మాత్రం శూన్యం అనిపిస్తుంది. పర్యవేక్షించాల్సిన అధికారులే పట్టించుకోకుండా ఉంటూ కనీసం తూతూమంత్రపు దాడులు కూడా చేయకుండా వ్యవహరిస్తున్నారని పలు విమర్శలు తాగిస్తుంది. వాస్తవంగా ప్రతి మండలానికి ఒక ఆహార భద్రత అధికారి ఉండి పర్యవేక్షణ చేయాల్సి ఉండగా ఇంతవరకు రేణిగుంట మండలంలో ఒక్కసారైనా గానీ ఆహార భద్రత అధికారి తనిఖీలు చేసిన దాఖలాలు కూడా ఎక్కడ కనిపించలేదు అని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**హెూటల్లో కానరాని ధరలు పట్టిక...** వాస్తవంగా ప్రతి హెూటల్లో హెూటల్ నిర్వాహకులు అందించే ఆహార పదార్థాలు, వాటి క్వాలిటీ, క్వాంటిటీ వంటి వాటిపై ధరలు పట్టిక తెలియజేయాల్సింది పోయి అవేమీ కస్టమర్లకు కనిపించకుండా వారి ఆకలిని ఆసరాగా చేసుకుని ఇష్టానుసారంగా వారి నుండి అందిన కాడికి దోచుకుంటూ కస్టమర్ల, యాత్రికుల జేబులో గుల్ల చేస్తూన్నారు. ఆహార పదార్థాలు ధరలు ఎలా ఉన్నాయి అంటే ఇడ్లీ 30 రూపాయలు, సాదా దోసె 60 రూపాయలు, మసాలా దోశ, 80 రూపాయల విక్రయిస్తుంటారు, ఇక భోజనం గురించి అయితే చెప్పాల్సిన అక్కర్లేదు ఏకంగా ఫుల్ భోజనం రూ.130లు నుండి 150 రూపాయల వరకు అమ్ముతున్నారని కొందరు యాత్రికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఫుడ్ సేఫ్టీ అధికారు ఈ కల్తీ ఆహారంపై కాస్త దృష్టికి సాధించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరుకుంటున్నా ఆహార వినియోగదారులు.

## గ్రామాభివృద్ధే... రాష్ట్రాభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

సలహాలను సూచనలను అడిగి తెలుసుకున్నారు. తిరుపతి రూరల్ మండలంలో తాగునీరు, డ్రైనేజీ, సానిటైజేషన్, డంపింగ్ యార్డు, పింఛన్లు, మఠం భూములపై నివేదికలు ఇవ్వాలని కోరారు. మఠం భూములకు పంచాయతీసెక్రటరీలు అనుమతులు ఇవ్వరాదని, గతంలో ఉన్న పంచాయతీ సెక్రటరీలు ఇష్టానుసారంగా అనుమతులు ఇవ్వడంతో ఇష్టానుసారంగా అక్రమ కట్టడాలు కట్టడంతో వర్షం కుల్చినప్పుడు పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నానని వారికి ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి లక్ష్యంగా అధికారులు పనిచేయాలని మీకు ఎటువంటి సమస్య వచ్చినా నేను అందుబాటులో ఉంటానని అధికారులు అందరూ సహకరించాలని గ్రామస్తులను కలుపుకొని పనిచేయాలని ఎమ్మెల్యే తెలిపారు.



## దేశం గర్వించదగ్గ మహానుభావుడు కలాం : ఇస్రో ఓఎస్డీ




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తన సమర్ధత ధైర్యం సేవా దృక్పథంతో మన దేశానికి అమూల్యమైన సేవలు అందించిన మహానుభావుడు అబ్దుల్ కలాం అని ఇస్రో ఓఎస్‌డి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. అబ్దుల్ కలాం ట్రస్ట్, తిరుమల తిరుపతి దేవస్థానం రోటరీ ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం జయంతి ఉత్సవాలు మంగళవారం మహతి కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇస్రో ఓఎస్‌డి లక్ష్మణ్‌కుమార్, డాలర్స్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ సి.దివాకర్ రెడ్డి, శాస్త్రవేత్త భవాని కుమార్, ఇంటర్నేషనల్ వెటర్నరీ శాస్త్రవేత్త కరుణానిధి, తిరుపతి సిటీ ఛాంబర్ అధ్యక్షులు ఆయుబుఖాన్, సర్వీస్ సివిల్ ఇంటర్నేషనల్ జాతీయ అధ్యక్షులు వై.ఎస్. యాదవ్, జూనియర్ ఛాంబర్ జాతీయ ఉపాధ్యక్షులు హర్షవర్ధన్ జ్యోతి ప్రజ్వలన చేసి కలాం జయంతి వేడుకలను ప్రారంభించారు. ఇస్రో ఓఎస్‌డి లక్ష్మణకుమార్ మాట్లాడుతూ భారతదేశం గర్వించే మహానుభావుడు డాక్టర్ అబ్దుల్‌కలాం జయంతిని జరుపుకుంటున్నామన్నారు. ఆయన భారతదేశం కోసం కలలు కన్నది కేవలం సాంకేతిక రంగంలో మాత్రమే కాకుండా సమగ్రంగా అభివృద్ధి చెందిన భారతదేశం అన్న కలం కల ప్రతి భారతీయునికి ప్రేరణగా నిలుస్తోందన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, డాలర్స్ గ్రూప్ చైర్మన్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజుల్లో టెక్నాలజీ ముందు ఉండడానికి అబ్దుల్ కలాం కృషి చేసారన్నారు. అదేవిధంగా యువత స్వయంకృషి పట్టుదలతో దేశ పురోగతిలో భాగస్వామ్యం కావాలన్నారు, కలాం దేశంలోని ప్రతి విద్యార్థికి ఆదర్శం అని, ప్రతి విద్యార్ధి ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తెచ్చుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని అభిప్రాయపడ్డారు. డా.హసీనా మాట్లాడుతూ ప్రజాసేవా పరంగా డాక్టర్ అబ్దుల్ కలాం ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకపోయినా, భారత రాష్ట్రపతిగా పనిచేయడం ఒక గొప్ప విషయమని పేర్కొన్నారు. అనంతరం సిటీ ఛాంబర్ అధ్యక్షులు ఆయుబుఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర పతి భవన్‌లో వివిధ సందర్భాలలో డాక్టర్ అబ్దుల్ కలాంని కలిసినప్పటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు. అబ్దుల్ కలాం యువత కోసం ఎంతో శ్రమించారని పేర్కొన్నారు. యువత ఆయన కలలను సహకారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం ట్రస్ట్ నిర్వాహ కులు భాషా, ఇస్రో శాస్త్రవేత్త భవాని కుమార్, ఇంటర్నేషనల్ వెటర్నరీ శాస్త్రవేత్త కరుణానిధి, సర్వీస్ సివిల్ ఇంటర్నేషనల్ జాతీయ అధ్యక్షులు వై.ఎస్. యాదవ్, జూనియర్ ఛాంబర్ జాతీయ ఉపాధ్యక్షులు హర్షవర్ధన్, ప్రో.స్టాన్లీ జయ కుమార్ ప్రసంగించారు. అనంతరం మురుగేషన్, కొండూరు అశోక్ కుమార్ రాజు, శాంతి, డాక్టర్ సూర్య ప్రకాష్ రెడ్డిలకు కలాం జాతీయ ఫెలోషిప్ అవార్డులను అందజేశారు. కె.సుధీర్, కలాం జీవిత సాఫల్య అవార్డ్‌ను ప్రో.స్టాన్లీ జయకుమార్ కి, కాలం విశిష్ట సేవ అవార్డును గోపీనాథ్, షేక్ హసీనా భాను అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎగ్జిబిషన్, వివిధ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు, జ్ఞాపకాలు అందజేశారు. అక్షయ క్షేత్రం, పాస్, ఆభయక్షేత్ర, నవజీవన్ సంస్థల స్పెషల్ చిల్డ్రన్ సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.



## శివయ్య సేవలో ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కమిషనర్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి నితీష్ కుమార్ కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ విచ్చేశారు. వారికి దేవస్థానం అధికారులు ప్రత్యేక రాహు-కేతు పూజ అనంతరం జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్నారు.

## చెంబెడు కాలవలో గుర్తుతెలియని శవం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** గోపాలవనం కోర్టుకి వెనుక వైపు గల చెంబేడు కాలువలో గుర్తు తెలియని సుమారు 35-40 సంవత్సరాలు వయస్సు గల మగ శవం గుర్తించబడినది. గుర్తు తెలియని శవంకి నల్ల రంగు తెలుపు రంగు పువ్వులు కలిగిన ఫుల్ చొక్కా, నలుపు, తెలుపు గీతాలు కలిగిన నలుపు రంగు ప్యాంటు దరించి ఉన్నాడు. సంబంధిత బంధువులు గుర్తుపడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## భక్తులకు నిత్యం అన్నదానం... ప్రతాప్ స్వామీజీ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయమైన అప్పలాయగుంటలో వెలసి ఉన్న ప్రసన్న వెంకటేశ్వరస్వామివారి ఆలయ దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రతిరోజు రోజురోజుకు భక్తులు సంఖ్య పెరుగుతున్నారు. అయితే స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు ఆకలితో తిరిగి వెళ్ళకుండా ఉండాలని ఆకాంక్షతో ఏకవీర సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ ఆరు నెలలుగా ముందుకు ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమం ప్రతిరోజు మధ్యాహ్నం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు నిర్వహిస్తున్నారు అన్నారు. సాధారణ రోజుల్లో రోజుకు 300మంది భక్తులకు అన్నదానం స్వీకరించగా, శనివారం రోజు మాత్రం భక్తుల రద్దీ సుమారు 800మందికి రుచికరమైన అన్నదాన కార్యక్రమం స్వీకరిస్తామన్నారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు తిరుపతి పరిసర ప్రాంతాల నుండే కాకుండా తమిళనాడు, కర్ణాటక నుండి అనేక మంది భక్తులు స్వామి వారిని దర్శనానికి విచ్చేస్తున్నారు. స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులు తిరిగి ఇంటికి వెళ్లాలంటే చాలా సమయం పడుతుందని భక్తులందరూ ఆకలితో వెళ్లకుండా ఉండాలని ఉద్దేశంతో ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజు నిత్యం అన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు ప్రతాప్ స్వామీజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకవీర సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కార్యకర్తలు అభిమానులు భక్తులు పాల్గొన్నారు.



## కూటమి పాలనలోనే గ్రామాలకు మహర్దశ

**ఓజిలి, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నెలవలసుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు శనివారం ఓజిలి మండలం కురుగొండ గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వైద్యులు డాక్టర్.దార అంకయ్య ఆధ్వర్యంలో స్థానిక టిడిపి నాయకులు కట్టాంరెడ్డి శ్రీనివాసు సుధాకర్ రెడ్డి, వజ్జా మస్తాన్ రెడ్డి, సోప్పలా వెంకటసుబ్బయ్య కొలపూడి సురేష్ రెడ్డి కన్నా సుబ్రహ్మణ్యం, కిష్టయ్య, బద్దెలి రవి ఉడుమల వెంకటేశ్వర్లు జానా .పద్మము సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఈ రోడ్లు మొత్తం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం నిధుల కింద జరుగుతాయన్నారు. గురుమూర్తి మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన అతికొద్ది కాలంలోనే గ్రామాలలో అభి వృద్ధి పనులకు పల్లెపండుగ వారోత్సవాల పేరుతో శ్రీకారం చుట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. టీడీపీ ప్రభుత్వం పాలనలో ముఖ్యమంత్రి చంద్ర బాబు హయాంలో మాత్రమే గ్రామాలకు అన్ని మౌలిక వసతులు ఏర్పడ్డాయని, రహదారుల సౌకర్యం సైతం పెద్ద ఎత్తున నిధులు మంజూరు అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## టపాకాయలు గోదాములు తనిఖీలు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** దీపావళి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా తొట్టంబేడు మండల పరిధిలో గల టపాకాయలు గోదాములను శనివారం తహసీల్దారు మధుసూదనరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారి లైసెన్సులను పరిశీలించారు. తహసీల్దారు మధుసూదనరావు మాట్లాడుతూ కలెక్టరు ఇచ్చిన మార్గదర్శకాలను ప్రతి టపాకాయలు వ్యాపారి పాటించాలన్నారు. ఒకవేళ ఎవరైనా ఈ నిబంధన ఉల్లంఘిస్తే లైసెన్సులు రద్దుకు సిఫారసు చేస్తామని ఆయన హెచ్చరించారు. గోదాముల్లో ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యాపారులను ఆదేశించారు. ప్రతి వ్యాపారి నిబంధనలకులోబడి టపాకాయలు విక్రయించాలన్నారు. డిప్యూటీ తహసీల్దారు జగన్మోహన్, సీనియర్ అసిస్టెంటు నారాయణ. రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాలలో జడ్జ్ ఆకస్మిక తనిఖీ



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోని గురుకుల పాఠశాలలో పలమనేరు జూనియర్ సివిల్‌కోర్ట్ జడ్జ్ లిఖిత ఆకస్మికంగా తనిఖీలను శనివారం చేపట్టారు. పాఠశాలలోని విద్యార్థులకు సాయంత్ర వేళల్లో అందించే అల్పాహారాన్ని వంటగదిలో పరిశీలించారు. అలాగే నిత్యవసర సరుకులు నిల్వ ఉన్న వంటగది పరిశుభ్రతను పరిశీలించారు. కాయగూరలు నిల్వ ఉన్న గదిని తనిఖీలు చేశారు. విద్యార్థులకు ఆరోగ్యం పట్ల వైద్య బృందంతో మాట్లాడి ఎప్పటికప్పుడు విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించి నాణ్యమైన వైద్యాన్ని అందించాలని జడ్జ్ సూచించారు. భోజనాలు పరిశుభ్రంగా వండి రుచిగా విద్యార్థులకు అందించాలని అక్కడ సిబ్బందికి తెలియజేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు పలమనేరు సీనియర్ సివిల్ కోర్టు జడ్జ్ పి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా ఈ తనిఖీలను చేపట్టామని జడ్జ్ లిఖిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు బార్ అసోసియేషన్ కార్యదర్శి బర్కత్, న్యాయవాదులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ వందరోజుల పాలన అట్టర్ ఫ్లాప్

### డా .చింతమోహన్




**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** టిటిడి పరిపాలన భవనం ఎదుట కేంద్ర మాజీమంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతా మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీధర్నా, లడ్డుపై విమర్శలు చేసి చంద్రబాబు నాయుడుకి డౌన్ ఫాల్స్ స్టార్ట్ అయింది. చంద్రబాబు నాయుడు ఇమేజ్ పడిపోయింది. తిరుమల తిరుపతి దేవస్థానం మేనేజ్మెంట్‌ను ప్రపంచమంతా పొగుడుతావుంది. ప్రపంచంలోనే గొప్ప యూనివర్సిటీగా పేరుగాంచిన హార్స్ వర్డ్ యూనివర్సిటీ కూడా టిటిడి ఉద్యోగులసేవలను గుర్తించి, పొగుడుతున్నారు. టిటిడి ఉద్యోగస్తుల క్రమశిక్షణ, వారి సేవలను నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ప్రపంచవ్యాప్తంగా టీటీడీకి గొప్ప పేరు ప్రఖ్యాతలు తెస్తున్న వేలాది మంది ఉద్యోగస్తులకు ఆశ్రయం లేదు. టిటిడి ప్రధాన అర్చకులు, అర్చకులు, శాశ్వత ఉద్యోగస్తులకు అలిపిరి వద్ద ఒక్కొక్కరికి 5 సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలి. అలిపిరి నుంచి పేరూరు వరకు టిటిడి భూములు ఉన్నాయి. ఆ భూములను టిటిడి ఉద్యోగస్తులకు కేటాయించాలి. సిమ్స్ హాస్పిటల్‌ను నిలబెట్టింది నేను, (చింతామోహన్) డాక్టర్ మన్మోహన్ సింగ్, యుపిఏ ప్రభుత్వం. సిమ్స్‌లో నిరుపేదలందరికీ ఉచితంగా వైద్యం అందించాలి. తిరుపతి స్థానికులకు మంగళవారం దర్శనం ఇవ్వడం టిడిపి ప్రభుత్వానికి ఇష్టం లేదా? కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శనం ఎందుకు ఆపారు? తిరుపతి ప్రజల ఓట్లు వేయించుకున్నారు. తిరుపతి వాసులకు ఉచిత దర్శనం ఇవ్వరా? టిటిడి మార్కెటింగ్ విభాగంలో వేల కోట్లు ఖర్చు చేస్తున్నారు. సరుకులు కొనుగోలుపై పారదర్శకత కావాలి. మార్కెటింగ్ విభాగంలో రేట్లు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. తిరుపతి, చిత్తూరు జిల్లాలో ఉన్న పదివేల మంది నిరుద్యోగులకు, నిరుపేద మహిళలకు ఒక్కొక్కరికి 5 పాడి ఆవులు బ్యాంకుల ద్వారా ఇవ్వాలి. టిటిడి కి అవసరమైన నెయ్యిని, తిరుపతి జిల్లా, చిత్తూరు జిల్లాల నుంచి స్వచ్ఛమైన ఆవు నెయ్యిని కొనుగోలు చేయాలి. టిటిడి ఇఓకు సూపర్ 6 డిమాండ్లు పై కాంగ్రెస్ కరపత్రం. దీపావళి లోపు అమలు చేయాలని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ డిమాండ్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపి గౌడ్, రవి, రావణ్, తేజోవతి, శాంతి యాదవ్, ముని శోభ, వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలు విధించొద్దు



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని రామచంద్రాపురంలో విద్యుత్‌కోతలు విధించొద్దని ఏపీ యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షులు చందమామల కోటయ్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన శనివారం రామచంద్రాపురం వాసులతో కలసి తొట్టంబేడు విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. రామచంద్రాపురంలో వందలాది కుటుంబాలు నివాసం ఉంటున్నాయన్నారు. ఈ గ్రామంలో నిత్యం గంటల తరబడి విద్యుత్ కోత విధిస్తుండటంతో ఈ గ్రామ వాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. విద్యుత్ కోతలతో దోమల బెడద ఎక్కువై జనం జ్వరాల బారిన పడుతున్నారన్నారు. తాగునీటికి సమస్యఉత్పన్నమవుతోందన్నారు. విద్యుత్ శాఖ అధికారులు ఇకనైనా స్పందించి ఈ సమస్య పరిష్కరించాలని ఆయన విజప్తి చేశారు.

## పంచాయతీలో పారిశుద్ధ్యంలోపిస్తే చర్యలు : డీపీఓ

### గ్రామ అభివృద్ధికి పంచాయతీ కార్మికులే మూల స్తంభాలు

### వి.కోట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ లక్ష్మమ్మ

**వి.కోట, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా వి.కోట ఈ మధ్యకాలంలో కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో వీకోట మేజర్ గ్రామపంచాయతీలో ఎక్కడ పారిశుద్ధ్యం లోపిస్తే పంచాయితీ కార్యదర్శులపై చర్యలు తీసుకుంటామని జిల్లా పంచాయతీ అధికారి పార్వతమ్మ సిబ్బందిని వెచ్చరికలు జారీ చేశారు. వి.కోట మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రజల నివాసాలు, మురికి కాలువల్లో నీటి నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలి సిబ్బందికి ఆదేశించింది. ఫాగింగ్ చేపట్టి దోమల నివారించాలని సూచించారు గ్రామాల్లో త్రాగునీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని, మురుగునీటి కాలువలు శుభ్రపరిచి వ్యర్థాలను ఊరిచివరకు తరలించాలని ఆదేశించారు.ప్రతి గ్రామ పంచాయతీలో తప్పని సరిగా 100శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలన్నారు. నూతనంగా విధుల్లో చేరిన పంచాయతీ సిబ్బంది విధిగా గ్రామపంచాయతీ కార్యాలయంలో 34రికార్డులను అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన నిధులను నిర్దేశించిన పనులకే కేటాయించాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ కార్మికులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. సర్పంచ్, జిల్లా పంచాయతీ అధికారి చేతులమీదుగా పంచాయతీ కార్మికులకు సోపులు, కొబ్బరి నూనె, చేతి తొడగలు, కాళీ బూట్లు అందజేశారు. గ్రామ అభివృద్ధికి పంచాయతీ కార్మికులే మూల స్తంభాలని వారి సంక్షేమం గ్రామపంచాయతీ బాధ్యతని తెలిపారు. పారిశుధ్య కార్మికులకు అవసరమైన వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వి.కోట మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ పి.యన్ లక్ష్మి , ఎంపీడీఓ ఈశ్వరన్, ఇఓ శివశంకరయ్య, ఇంచార్జ్ ఈఓపీఆర్‌డి వెంకటరమణ, పృద్వి, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.



## హైవే సిక్స్ లైన్ పనులపై జేసీ పరిశీలన



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** బంగారు పాల్యం మండల కేంద్రంలోని హైవే సిక్స్ లైన్ రింగ్ రోడ్ కు సంబంధించిన స్థలం సేకరణలో 2022 లో స్థలానికి సంబంధించిన డబ్బులు యజమానులకు అందజేశారు. రింగ్ రోడ్డు వచ్చే స్థలంలో హెూటల్ కలా గ్రాండ్ యాజమాన్యానికి 2022లో రూ. 4. 50 కోట్లు అందాయి. కళా గ్రాండ్ యాజమాన్యానికి ఇంకా రూ. 5 కోట్లు రావలసిఉంది. దీంతో వారి హెూటల్‌ని ఖాళీ చేయకపోవడంతో హైవే పనులకు ఆటంకం కలగడంతో శనివారం కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ విద్యాధరి స్వయంగా వచ్చి పరిశీలించి యాజమాన్యంతో మాట్లాడి తక్షణమే స్థలాన్ని ఖాళీ చేయాలని ఆదేశించారు. యాజమాన్యం స్థలం ఖాళీ చేయాలంటే కనీసం ఒక నెల అయినా మాకు టైం కావాలని యాజమాన్యం కోరగా జాయింట్ కలెక్టర్ ఇప్పటికే ఆలస్యం అయినందున మీకు సమయం ఇవ్వడానికి కుదరదు అని వెంటనే ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఆఖరికి మూడు రోజులు టైం ఇవ్వడం జరిగింది. హైవే పనులు ప్రారంభించడానికి జాయింట్ కలెక్టర్ విద్యాధరి ఆదేశాలు తెలియజేశారు.

## ఎస్వీయూలో పీజీ సీట్లు భర్తీ చేపట్టాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో పీజీ కోర్సుల సీట్లు భర్తీ చేపట్టాలని గిరిజన నవ సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శంకర్ నాయక్ కోరారు. ఈ మేరకు శనివారం ఎస్వీయూ రిజిస్ట్రర్ భూపతి నాయుడును ఆయన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి వినతి అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాలరాసిన రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సెంట్రలైజ్డ్ అడ్మిషన్లు నిర్వహించింది. ఫలితంగా రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాల్లో పీజీ అడ్మిషన్ల భర్తీ నిలిచిపోయే అన్నారు. ఆయా డిపార్ట్మెంట్లలో పీజీ కోర్సుల సీట్లు 40 శాతం కూడా మించలేదన్నారు. గతంలో నిర్వహించిన అడ్మిషన్ల ప్రక్రియ నిజంగానే ఈ సంవత్సరం కూడా కొనసాగుతుందని, ఈ నిబంధనను ఎత్తివేసి ఏపీ పీజీ సెట్ వ్రాసిన విద్యార్థులకు, డిగ్రీ పాసైన విద్యార్థులకు పీజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజనవ సమాజ్ విద్యార్థి విభాగం నాయకులు ప్రశాంత్, సునీల్ నాయక్ పాల్గొన్నారు.

## వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏపీ ఎన్జీఓ నేత ప్రత్యేక పూజలు



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలో శనివారం తొట్టంబేడులోని హరిజనవాడలో వెలసిన వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ భక్త బృందం ఆధ్వర్యంలో స్వామికి ఉదయం నుంచి నిత్య అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయం వద్ద కోలాటాలు. నృత్య ప్రదర్శనలు జరిపారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా ఏపీ పంచాయతీ రాజ్ మినిస్ట్రీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి చెంచురత్నం యాదవ్‌తో పాటు సర్పంచ్ సుబ్బయ్య, మాజీ సర్పంచ్ సిద్దయ్య, గంగాధరం. గ్రామస్తులు మణి, భాస్కర్. రమేష్, రవి. వెంకటేష్, అశోక్. వెంకటయ్య. తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## ఛాయాపురంలో శని త్రయోదశి పూజలు : పోటెత్తిన భక్తులు



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రాయల్ చెరువు సమీపంలోని చాయాపురంలో వెలిసి ఉన్న శనేశ్వరాలయంలో శనివారం శని త్రయోదశి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ పూజలకు పరిసర గ్రామాల నుంచి భక్తులు పోటెత్తారు ఆలయ ధర్మకర్త ఉంగరాల సుబ్రహ్మణ్య శర్మ స్వామి వారికి తైలాభిషేకం నిర్వహించారు అనంతరం వివిధ రకాల పుష్పాలు నూతన వస్త్రాలు స్వామివారిని అలంకరించారు. ఈ నేపథ్యంలోనే శని నివారణ హెూమాలు గోపూజ నిర్వహించారు త్రయోదశ పూజలో పాల్గొన్న భక్తులకు అన్నదానం చేశారు.

## జిల్లా జూడో జట్టుకు టీ షర్ట్స్ పంపిణీ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** స్కూల్ గేమ్స్ అండర్ 17 జిల్లా జూడో జట్టులో ఎంపికై ఈనెల 20, 21 తేదీలలో శ్రీకాళహస్తి జరుగుతున్న పోటీలలో పాల్గొని జట్టు సభ్యులకు టీ షర్ట్స్ పంపిణీ చేశారు. శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో శనివారం జరిగిన కార్యక్రమానికి అరవింద్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఆదినారాయణ రావు, ఎన్ఆర్ఐ తుటుకూరి శ్యామ్ సుందర్, డి యస్ డి ఓ సయ్యద్ ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడాకారులకు టీ షర్ట్స్ అందజేశారు. జూడో పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు రాష్ట్రస్థాయి జరిగే పోటీలలో విజేతలుగా నిలిచి బంగారు పతకాలు సాధించి జాతీయ స్థాయికి వెళ్లాలని జిల్లా జూడో సంఘం అధ్యక్షులు నూకతోటి రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జట్టు కోచ్ గోపి, కార్యదర్శి చీనేపల్లి కిరణ్ కుమార్, జిల్లా యస్.జి.యఫ్ కార్యదర్శి పిడి బాబు, కట్టా దొరస్వామి నాయుడు, సివిల్ ఇంజనీర్ ప్రేమ్ చెంద్, కమతం రామకృష్ణ, ఈ కార్యక్రమంలో యన్. ఆర్. ఐ సురేష్, సురేష్ నంద, పియిటి వాణి, వెంకటమునిలు పాల్గొన్నారు.

# దళిత ఉద్యోగుల హక్కులను కాలరాయెద్దు

- వారి మనోభావాలను దెబ్బ తీయొద్దు
- ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల రక్షణ బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే
- చిత్తూరు ఎంపీ జాతీయ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** దళిత ఉద్యోగుల హక్కులను కాలరాయొద్దని. ప్రభుత్వ సంస్థలకు సూచించారు ఎంపీ జాతీయ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. వారి మనోభావాలను దెబ్బతీయద్దని తెలియజేశారాయన. ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులకు రాజ్యాంగపరంగా, శాసనపరంగా కల్పించిన హక్కులు, ప్రత్యేక రక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు, ఉద్యోగుల విషయంలో ప్రభుత్వ సంస్థలు ఎలా నడుచుకోవాలో అన్న అంశాల పై జాతీయ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఎప్పటికే కేరళ రాష్ట్రంలోని మున్నార్, కొచ్చి ప్రాంతాల వేదికగా సదస్సులు నిర్వహించిన నేషనల్ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు,.. శనివారం కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో కూడా సమీక్షా సమావేశాలు నిర్వహించారు. జాతీయ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ సారథ్యంలో నిర్వహించిన ఈ సమావేశాలలో కర్ణాటక రాష్ట్ర చీఫ్ సెక్రటరీ డాక్టర్ షాలిని రాజ్ నీష్‌తో కలిసి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పాల్గొన్నారు.దళిత ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్వహించిన ఈ సదస్సులకు దేశంలోని అన్ని రాష్ట్రాలకు సంబంధించిన హెచ్వోడీలు, కెనరా బ్యాంక్ ప్రతినిధులు, బిఈఎల్, హెచ్ఏఎల్, బెంగళూరుకు చెందిన ఐఐ ఎస్‌సి వంటి ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన ఉద్యోగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ సభ్యుని హెూదాలో దగ్గుమళ్ళ ప్రసాదరావు.. దళిత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖాముఖి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు తమకు సంబంధించిన పలు సమస్యలను చిత్తూరు ఎంపీ ప్రసాదరావు దృష్టికి తీసుకువచ్చారు. అలాగే వినతి పత్రాలను కూడా సమర్పించారు. అనంతరం చిత్తూరు పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల అభ్యున్నతే ధ్యేయంగా జాతీయ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ పని చేస్తోందన్నారు.

## తవ్వకాలు జరిపే ముందు జాగ్రత్తలు పాటించాలి

**ఓజిలి, మేజర్‌న్యూస్:** మండలంలోని అత్తివరం, నాయుడు పేట, గూడూరు పరిసర ప్రాంతాలలో (ఎజిపి) అండ్ పి గ్యాస్ సరఫరా పరిశ్రమ యాజమాన్యం గ్యాస్ పైపులైన్లులు వేసి ఉన్నారని. ప్రజలు త్రవ్వకాల జరిపే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పరిశ్రమ యాజమాన్యానికి తెలియజేయాలని ఏజిపి అండ్ జిపి గ్యాస్ యాజమాన్యం శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గ్రామస్తులు కొంత మంది రోడ్డు పక్కన, తమ ఇంటి చుట్టు పక్కల ఆవరణాలలో ఎటువంటి. ముందస్తు సమాచారం. లేకుండా తవ్వకాలు 82 ధ్యాన్ ఫైల్లను ధ్వంసం చేసు న్నారని పేర్కొన్నారు. ఆ సమయంలో గ్యాస్ లీకై ప్రాణ, ఆస్తి నష్టం 287 అవకాశాలు చాల ఎక్కువగా ఉన్నాయి. ఎజిపి వెచ్చరించారు. పైపులైన్లను ధ్వంసం చేసే వారిపై చట్ట పరమైన చర్యలు తప్పదని తెలిపారు. కావున తవ్వకాలు జరిపే ముందు పరిశ్రమ యాజమాన్యానికి మందస్తు సమాచారం ఇవ్వవలసిందిగా సూచించారు.( ఎజిపి) అండ్ పి పరిశ్రమ అత్యవసర నెంబర్ : 1800 2022999 కాల్ చేసి తెలియజేయండి అని తెలిపారు.

## రేపటి నుంచి పల్లె పండగ వారోత్సవాలు

**గుడిపాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో రేపటి నుంచే పల్లె పండగ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శివ రాజులు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన అధికారంలో వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన సిమెంట్ రోడ్లు, బిటి రోడ్లకు ,శంకుస్థాపన ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఎంపీడీవో శివ రాజులు తెలిపారు. ఇందులో భాగంగా 20వ తేదీ కొత్తకోట, 197 రామాపురం, నంగ మంగళం, పానాటూరు, కిల్లారిపల్లి, రామా బద్రాపురం ,గుర్రాల మిట్ట, గ్రామాలలో పలు రకాల సిసి రోడ్లకు శంకుస్థాపన చేస్తున్నట్లు ఎంపీడీవో శివరాజులు తెలిపారు.

## పాకాల ఎస్ఐ, స్టేషన్ రైటర్ సస్పెన్షన్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఒక రోడ్డు ప్రమాదం కేసు నమోదు చేయకుండా అలసత్వం ప్రదర్శించి, ముద్దాయి పేరును తారుమారు చేసినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో బాధ్యతారాహిత్యంగా విధులు నిర్వర్తిస్తూ, చట్టాన్ని దుర్వినియోగం చేసినట్లు విచారణలో ప్రాథమిక నిర్ధారణ జరిగింది, క్రమశిక్షణా చర్యలలో భాగంగా సదరు పాకాల పోలీస్ స్టేషన్ ఎస్ఐ మహేష్ బాబు, స్టేషన్ రైటర్ హెచ్‌సీ – 2839 మొగిలీశ్వర్ రెడ్డి లను వెంటనే సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసులు చట్ట ప్రకారం చిత్తశుద్ధి, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, అవినీతి అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని. క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లా పోలీసులను హెచ్చరించారు.

## 23 న కాణిపాకం వరసిద్దుని హుండీ లెక్కింపు

**ఐరాల, మేజర్ న్యూస్:** ఈనెల 23 వతేది బుధవారం ఉదయం 7 గంటలకు కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి హుండీ కానుకలను లెక్కిస్తున్నట్లు ఆలయ ఈవో పట్టేం గురుప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈహుండీ కానుకలు లెక్కింపు కార్యక్రమానికి ఆలయ అధికార్లు, ఆలయ సిబ్బంది, ఇండియన్ బ్యాంక్ అధికార్లు సకాలంలో పోనాలని ఆలయ ఈవో కోరారు.

**నిర్మాణంలో ఉన్న అన్నదానం భవవాన్ని పరిశీలించిన ఈఓ:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో మరమ్మతులు చేసి నూతనంగా నిర్మిస్తున్న అన్నదానంభవనమును శనివారం ఆలయ ఈవో పట్టేం గురుప్రసాద్ స్వయంగా పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఈఈ వెంకట నారాయణ, ఆలయ ఎఇఓ రవీంద్ర బాబు, ఎఈ శివ అంజనేయులు తదితరలు పాల్గొన్నారు.

## దొంగలించిన సొత్తు ఆరునెలల తర్వాత లభ్యం



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని రాజనాల బండ శ్రీ వీరాంజనేయ దేవస్థానంలో దొంగతనం ఐన ఆరునెలల తర్వాత బయట పడ్డ నగలు. వివరాలు ఇలా ఉన్నాయి. అన్నమయ్య జిల్లా,వాల్మీకిపురం మండలం, చెరుకు వారి పల్లికి చెందిన చెంగాల లక్ష్మన్న భార్య కృష్ణమ్మ తన నగలు తన ఇంటిలో గల ట్రంకు పెట్టెలో పెట్టిఉంచినది. అదేగ్రామానికి చెందిన ఒక వ్యక్తి వాళ్ళ ఇంటికి వచ్చిపోతూ ఆ ట్రంకు పెట్టెలో గల నగల పై కన్నువేశాడు. ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి అందులో నుండి 42 గ్రాముల రెండుపేరిట బంగారు చైను, 20గ్రాముల బంగారు గాజులు దొంగలించుకొని వెళ్ళి ముత్తూట్ ఫైనాన్స్ లో కుదవపె ట్టారు. ఇంట్లో దొంగతనం జరినట్లు ఎటు వంటి ఆనవాలు కనబడలేదు కాబట్టి కృష్ణమ్మ యదావిధిగా కుటుంబసభ్యులతో కలసి ఉండేది. శ్రీరామనవమి సందర్భంగా నగలు ధరించాలని చూస్తే ట్రంకుపెట్టెలో నగలు లేవు. వెంటనే ఈ విషయాన్ని చౌడేపల్లి మండలంలో గల రాజనాల బండవీరాంజనేయ దేవస్థానం లో తెలియజేశారు. అక్కడ దేవస్థానం సిబ్బంది చెప్పినట్లుగానే ఇంటికొకరిని పిలుచుకొని వచ్చి ప్రమాణం చేయమన్నారు. అక్కడ అనుమానితుడు దొరకడం,నగలు పెట్టిన చోట తెలియజేయడం,జరిగింది. అంతనే సదరు నగలు పెద్దమనుషులు తెచ్చిఇచ్చినారు. ఈ నగలను స్వామివారి సన్నిదిలో దొంగలించబడ్డ సొత్తులు తిరిగి ఇవ్వడం జరిగింది. నగలు తీసుకున్న కృష్ణమ్మ స్వామివారి కృప వలన మా నగలు మాకులభించాయని ఆవిడ అన్నారు.

# చిత్తూరు అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

**- గడిచిన ఐదేళ్లలో చెరువులు, చెక్ డ్యాముల నిర్వహణ గాలికి వదిలేశారు**
**- ముఖ్యమంత్రికి విన్నవించిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్ :** చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విన్నవించారు. శనివారం మంగళగిరి లోని టిడిపి పార్టీ కార్యాలయంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో నిర్వహించిన సమావేశంలో భాగంగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముఖ్యమంత్రి ని, సంబంధిత శాఖల మంత్రులను కలిసి వినతి పత్రాలు అందించారు. ప్రధానంగా చిత్తూరు రూరల్, గుడిపాల మండలాల పరిధిలో రైతుల కోసం చెరువుల నిర్వహణ చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. రైతులకు ఎంతో అవసరమైన చెరువుల నిర్వహణ, చెక్ డ్యామ్ ల మరమ్మతులు, కొత్త వాటి నిర్మాణంపై గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం ప్రదర్శించిందని, ఫలితంగా వర్షపు నీటిని నిల్వ చేసే సామర్థ్యం తగ్గిపోయిందన్నారు. చిత్తూరు రూరల్, గుడిపాల మండలాల పరిధిలో 280 చెరువుల మరమ్మతులు, నిర్వహణ, నూతన చెక్ డ్యామ్ ల నిర్మాణానికి రూ.33.44 కోట్లు అవసరం అవుతుందని అధికారులు అంచనాలు తయారు చేసినట్లు వివరించారు. చిత్తూరు నగరంలోని నీవానది ఆధునికరణ కోసం రూ.175 కోట్లు మంజూరు చేయాలన్నారు. 2018 తెదేపా హయాంలో చిత్తూరు నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు గాను నీటి సరఫరా కోసం అమృత్ పథకం కింద మంజూరు చేయబడి 75 శాతం పూర్తయి అనంతరం వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిన అడవి పల్లి రిజర్వాయర్ నుండి పైప్ లైన్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి చిత్తూరు నగర ప్రజలకు నీరు అందించాల్సిందిగా కోరారు. నియోజకవర్గంలో నాలుగు ప్రధాన రహదారుల అభివృద్ధి కోసం రూ.11.50 కోట్లు, చిత్తూరులో యూనివర్సిటీ ఏర్పాటు, చెన్నై – బెంగళూరు మధ్య చిత్తూరు నియోజకవర్గ పరిధిలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు, టూరిజం, హెల్త్ కేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే వినతులపై ముఖ్యమంత్రి, మంత్రులు సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు.

# వైద్య సేవలు యాప్‌లో నమోదు చేయాలి : డిఎంహెచ్ఓ

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఓ ప్రభావతి దేవి ఆధ్వర్యంలో ఐహెచ్ఐపి, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంపై వైద్యాధికారులతో శనివారం జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐహెచ్ఐపి ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్రోగ్రామ్ కింద ప్రతిపిహెచ్సి లో జరిగే అన్ని రకాల ఓ పి సేవలను ఈ యాప్ నందు పొందుపరచాలి. అలాగే రక్త పరీక్షల సేవలను, ఫీల్డ్ లో ఆరోగ్య కార్యకర్తలు చేసిన రక్త పరీక్షలను, వివిధ రకాల ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలకు అందించిన సేవలను ఈ ఫోర్టల్ నందు తప్పక ప్రతిరోజు నమోదు చేయాలి. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి నందు కాన్పైన ప్రతి డెలివరీ కేసు బిడ్డకు 24 గంటల లోపల అన్ని రకాల వ్యాధిని వ్యాధి నిరోధక టికాలు ఇచ్చి యూవిన్ యాప్ నందు అప్లోడ్ చేయాలని డాక్టర్ హనుమంతరావు తెలిపారు. దీని ద్వారా ఏఏ రకాల వ్యాధులు ఎక్కడెక్కడ ఎక్కువగా ఉన్నాయో ముందుగానే తెలుస్తుంది తద్వారా మనం ఇవ్వవలసిన సేవలకు అన్ని రకాల ప్రణాళికలు వేసుకొని సేవలు అందించడానికి సులభం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎల్సిడి కోఆర్డినేటర్ డాక్టర్ శిరీష, ఎపిడీమియాలజిస్ట్ శ్రీవాణి పాల్గొన్నారు.



# మద్యం తాగి వాహనం నడిపిన కేసులో 14 మందికి జరిమానా

**- చిత్తూరు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నిత్యబాబు**

**చిత్తూరు క్రైమ్ మేజర్ న్యూస్:** మద్యం తాగి వాహనాలు నడిపిన 13 మందికి ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున లక్షా ముప్పై వేల రూపాయల జరిమానా, మద్యం తాగి రెండవసారి వాహనం నడిపిన వ్యక్తికి 15 వేల రూపాయలు జరిమానా విధించినట్లు చిత్తూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్యబాబు తెలిపారు. జిల్లా ఎస్పీ వి.ఎన్ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు చిత్తూరు సబ్ డివిజన్ డి.ఎస్పీ టి.సాయినాథ్ ఆధ్వర్యంలో చిత్తూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్య బాబు శుక్రవారం వాహన తనిఖీ చేస్తున్న సమయంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 14 మంది పట్టుబడ్డారు.వీరిని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో ఈ రోజు ఉదయం ప్రవేశపెట్టగా జడ్జి ఉమా దేవి వాహనదారులకు 13 మందికి ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున మొత్తం లక్ష 30 వేల రూపాయలు, రెండవ సారి మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి 15 వేలు రూ.లు మొత్తం లక్షా నలభై ఐదు వేలు జరిమానా జరిమానా విధించడం జరిగిందన్నారు. గడచిన 10 నెలల వ్యవధిలో చిత్తూరు ట్రాఫిక్ పోలీసులు మద్యం సేవించి వాహనాలు నడిపిన 424 మందికి సుమారు 42.5 లక్షల రూపాయల ఫైన్ విధించడం జరిగింది,రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, జిల్లా లోని ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలను తప్పక పాటించాలని లేదా భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్యబాబు తెలిపారు. మద్యం తాగి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం, ఇది మీ ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తుందని మద్యం సేవించిన వ్యక్తి డ్రైవింగ్ చేయడం పై సెక్షన్ 185 క్రింద మొదటి సారి నేరం చేస్తే రూ. పది వేలు జరిమానా, లేదా 6 నెలల జైలు శిక్ష, లేదా రెండును విధించవచ్చు, రెండవ సారి నేరం చేస్తే రూ.15 వేలు లేదా 3 సం.ల జైలు శిక్ష, లేదా రెండును విధించవచ్చునని కావున వాహనం నడిపే సమయంలో వాహనదారులు రోడ్డు భద్రతా రహదారి నిభందనలు తప్పక పాటించి ప్రమాదాలు, జరిమానాలు, శిక్షలకు గురి కాకుండా ఉండాలని సూచించారు.

# ప్రజలు జగన్ మోహన్ రెడ్డిని నమ్మే పరిస్థితి లేరు

**- టీడీపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్**

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాయ మాటలను నమ్మే పరిస్థితిలో లేరని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ అన్నారు. శనివారం స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోదండ యాదవ్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలనతో దౌర్జన్యాలు, దందాలు, భూ ఆక్రమణలు, రాజకీయ వేధింపులతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయి 2024 సార్వత్రిక ఎన్నికలలో వైకాపా పార్టీకి కేవలం 11 అసెంబ్లీ స్థానాలకు మాత్రమే పరిమితం చేసి, ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేసిన జగన్మోహన్ రెడ్డి వైఖరిలో మార్పు రాకుండా పరిపాలనా దక్షత, రాజకీయ అనుభవం కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అంచలంచెలుగా మద్యపానం నిషేధం చేస్తామని హామీ ఇచ్చి నాసి రకం మద్యంతో ప్రజల ప్రాణాలతో ఆట్లాడుకున్నావు , నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ వారికి భర్తీ చేయకుండా వారిని మోసం చేశారు. నీ ధన దాహానికి పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పడానికి ముందుకు రావడానికి భయపురాంతకు గురయ్యారు. లాండ్ టైటిల్ యాక్ట్ ను ప్రకటించి ప్రజలను మోసగించడంతో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు., అనంతరం జిల్లా పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో వృద్ధాప్య పెన్షన్ ను మూడు వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి ప్రతి సంవత్సరం 250 రూపాయలు పెంచుతూ ప్రజలను మోసం చేసి, చెత్త పన్ను వసూలు చేసిన చెత్త ముఖ్యమంత్రి అనిపించుకున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం దీపావళి పండుగ నాడు మరొక హామీని కూడా నెరవేస్తారని చెప్పడం జరిగింది, జగన్మోహన్ రెడ్డి మోసపు మాటలు,అబద్దాలతో ఇంకా ప్రజలు ను ఇంకా మోసం చేయాలని చూస్తే ఆ ఎమ్మెల్యే హోదా కూడా లేకుండా చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి గోపాల్, టిడిపి నాయకులలు యువరాజు, ధరణి ప్రకాష్,సురేష్, కరుణాకర్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.






# జాతీయ సఫాయి కరంచారి కమిషన్ చైర్మన్ ఎం.వెంకటేశన్‌ను మర్యాపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** జిల్లాలో 3 రోజుల పర్యటన నిమిత్తం విచ్చేసిన జాతీయ సఫాయి కరంచారి కమిషన్ చైర్మన్, న్యూ ఢిల్లీ ఎం.వెంకటేశన్‌ని శనివారం కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం నందు పుష్ప గుచ్చాలు ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిశారు.

# నామినేషన్ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఉద్యోగికి హృదయపూర్వక ధన్యవాదాలు : చీర్ల కిరణ్



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలో ఏడీ బిల్డింగ్ ఆవరణలోటీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకు ఎలక్షన్ లో పోటీ చేస్తున్న మనందరి ప్యానల్ అయిన చీర్ల కిరణ్, గుంటూరు రేఖ వంకీపురం పవన్, సునిల్ కుమార్ యాదవ్, మణికంఠ నామినేషన్ల కార్యక్రమానికి పెద్ద మనస్సుతో పెద్ద ఎత్తున విచ్చేసి ఆశీర్వదించిన ఉద్యోగులందరికీ పేరుపేరునా మనస్ఫూర్తిగా చేతులు జోడించి ధన్యవాదాలు తెలియచేస్తున్నామని తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, అసోసియేట్ ప్రెసిడెంట్ చీర్ల కిరణ్ అన్నారు. ఈ ప్యానల్ లో ఉన్న ఐదుగురుకి మీ పవిత్రమైన అమూల్యమైన ఐదు (5) ఓట్లు వేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరి ప్రార్థిస్తున్నామన్నారు. మనమంత ఒకే కులం, శ్రీవారి సేవ కులం, అవినీతికి వ్యతిరేకులం అని చీర్ల కిరణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర ఎంప్లాయిస్ అసోసియేషన్ టిటిడి ఉద్యోగస్తులు, నాయకులు పాల్గొన్నారు.

# ఆటోను ఢీ కొన్న లారీ.. ఒకరి మృతి

**- ఏడుగురికి గాయాలు**

**సూళ్లూరుపేట, రూరల్ మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట మండలం నాదెండ్ల వారి కండ్రిగ జాతీయ రహదారిపైరోడ్డు ప్రమాదం జరిగింది. ఆటో ను లారీ ఢీకొని ఒకరు మృతి, ఏడుగురికి గాయాలు అయిన ఘటన శనివారం వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దొరవారి సత్రం మండలం నుంచి ఆటోలో సూళ్లూరుపేట నియోజక వర్గం పరిధిలోని తడ మండలంలో ఉన్న ప్రైవేట్ కంపెనీకి వెళుతున్న క్రమంలో అతివేగంతో వెనుక వైపు నుంచి వస్తున్న లారీ ఢీ కొనడంతో ఈ ఘటన సంభవించిందన్నారు. ఈ ఘటనలో ఆటో డ్రైవర్ ఉల్లాం మునిరాజ 32 సం అక్కడికక్కడే మృతిచెందాగా, మరో ఏడుగురికి తీవ్ర గాయాల పాలు కాగా వారిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ముగ్గురికి మెరుగైన చికిత్స నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆటోలో ఉన్న వారంత దొరవారి సత్రం 'యోకొల్లు గ్రామానికి చెందిన వారు సంఘటన స్థలానికి సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి, సీఐ మురళీకృష్ణ, ఎస్ఐ బ్రహ్మనాయుడు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని ఆర్డీవో కిరణ్మయి వైద్యులకు సూచించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మురళీకృష్ణ, ఎస్ఐ బ్రహ్మనాయుడు తెలియజేశారు.





## హత్యాయత్నం కేసులో నిందితుల అరెస్ట్

**గూడూరు, మేజర్‌న్యూస్:** రెండవ పట్టణ పరిధిలో ఇరు వర్గాల మధ్య ఆస్తి విషయంలో ఏర్పడిన స్పర్ధలతో హత్యా యత్నం చేసిన ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు సిఐ శ్రీనివాసు లు తెలిపారు. ఈనెల 13న సుబ్రహ్మణ్యం, ధనమ్మ, చెంచు కృష్ణయ్య ఇతర కుటుంబ వ ా ర ి ణా య ం ం ధ ా ల తో హత్యాయత్నం చేసిన వినయ్, భాస్కర్, సురేష్, రాజేష్, నరసిం హులను అరెస్ట్ చేయగా మనోహర్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఇరువురి మధ్య ఆస్తి విష యంలో వివాదం నెలకొని ఉన్నట్లు తెలిపారు. ముద్దాయిలను కోర్టులో హాజరు పరచగా రిమాం డ్ విధించినట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో ఎస్ఐ గోపాల్, రాజు పాల్గొన్నారు.



2

## వద్ధాశ్రమంలో అన్నదానం



**గూడూరురూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలోవ శనివారం వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఆదిశంకర కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ భారతి తన పుట్టిన జోరును వృద్ధాశ్రమంలో చేసుకున్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు భోజనం తినుబండారాలును అందించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ బాధ్యలతోపాటు భారతి సన్నిహితులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కన్నలి సుబ్రహ్మణ్యం రెడ్డికి శ్రద్ధాంజలి

– ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి 19సీటీఆర్26

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: ఏర్పేడు మండలం ఇసుక తాగేలి గ్రామంలో కన్నలి సుబ్రహ్మణ్యం రెడ్డి స్వర్గస్తులయ్యారు. వారి భౌతిక కాయానికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొద్దుల వెంకట సుధీర్ రెడ్డి నివాళిలులార్పించి. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.



## అడవి పందుల నివారణకు డ్రిప్ వాడుకోవచ్చు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** పంట పొలాల్లో పండించిన పంటలను అడవి పందులు నివారణకు డ్రిప్ వాడుకోవచ్చని రైతు శిక్షణ కేంద్ర నాగపద్మిని అన్నారు. కార్వేటినగరం మండలం కత్తెరపల్లి, ముక్కరవనిపల్లి గ్రామాలందు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ,రైతు శిక్షణ కేంద్ర ఏ డీ ఏ నాగపద్మిని మాట్లాడుతూ అడవి పందుల నివారణ, డ్రిప్, స్ప్రింక్లర్ రాయితీ, పట్టు పరిశ్రమ శాఖ రాయితీ తదితర విషయాలు చర్చించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారిని హేమలత, వ్యవసాయ శాఖ అనుబంధం శాఖ అధికారులు గ్రామాల రైతులు, వి ఏ ఏ కుసుమ పాల్గొన్నారు. రైతులు పాల్గొన్నారు.

## చంద్రమాకులపల్లి పొలం పిలుస్తుంది

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధి లోని చంద్రమాకుల పల్లి గ్రామంలో శని వారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరి గింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం, నూతన పద్ధ తులపై అవగాహన కల్పిస్తున్నట్లు వ్యవసా యధికారి ఫయాజ్ తెలిపారు. రైతులు ఎప్పటి కప్పుడు కొత్త విషయాలు నేర్చుకొని ఇతర రైతులకు చెప్పడం ద్వారా రైతులందరు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రైతు లు పంటలకు సంబంధించి ఏ సమస్య ఉన్న అధికారులు, శాస్త్రావేత్తలా సలహాలు సూచనలు పాటించాలన్నారు. అనంతరం రైతుల పంటలకు డ్రోన్ ద్వారా పిచికారీ చేసి దాని వలన ఉపయోగాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రోన్ అధికారులు, వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## కోట చెరువు దళితవాడలో తాగునీటి సమస్య పరిష్కరించండి

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్న కోట చెరువు దళితవాడలో గత రోజులుగా తాగునీరు సక్రమంగా విడుదల చేయడం లేదని దళితులు తాగునీటికి వ్యవసాయ పొలాల్లో నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పంచాయతీ అధికారులు స్పందించి త్రాగునీటి సరఫరాను సక్రమంగా నీటిని విడుదల చేయాలని దళితుల కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి నాగరత్నమ్మ వివరణ కోరగా నీటిని సక్రమంగా విడుదల చేసేం దుకు చర్యలు చేపడతామని ఆమె తెలిపారు.



# రైతులకు సకాలంలో సలహాలిచ్చి సాయపడండి

### - జిల్లా వ్యవసాయ శాఖ ట్రైనింగ్ కోఆర్డినేటర్ డైరెక్టర్ భాస్కరయ్య



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో రాబోవు రబీలో సకాలం లో సరైన సలహాలు ఇచ్చి రైతులకు సాయపడాలని వ్యవసాయ జిల్లా ట్రైనింగ్ కోఆర్డినేటర్ భాస్కరయ్య కోరారు. శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ సమావేశ మందిరంలో డివిజన్ స్థాయి రైతు సేవ కేంద్రాలు సిబ్బంది శిక్షణలో ఆయన మాట్లాడారు. వరిలో రకాల ఎంపిక నుండి. నారు పెంపకం. నాట్లు ఎరువులు యాజమాన్యం. చీడల నివారణపై రైతుల కు ఎప్పటికప్పుడు శాస్త్రీయ సలహాలు అందించాలని సిబ్బందికి ఆయన సూచించారు. సేంద్రియ ఎరువులు వాడకం పెంచి రసాయన ఎరువులు. కలుపు మందులు వాడకం తగ్గించాలని తెలిపారు. రసా యన కాలుష్యాలు నుండి నేలలను కాపాడి. భావితరాలకు ఆరోగ్యమైన భూమిని అందించాలని సూచించారు. నేడు వర్షాలు సానుకూలంగా పడుతుండడంతో రైతులకు అండగా ఉండి పంట దిగుబడులు పెం చాలని కోరారు. జిల్లా వనరుల కేంద్రం ఏఓ వేణుగోపాలరావు వరిలో చేపట్టవలసిన మేలైన యాజమాన్యం గురించి వివరించారు. రబీ కాలంలో ఆర్ఎన్ఆర్.15048, కెఎన్‌యం. 733, బి. పిటి 2841 (బ్లాక్ రైస్), 3082 ,ఎన్. ఎల్. ఆర్. 34449 నెల్లూరు ధన్యరాశి రకాలు సాగుకు అనువైనవిగా తెలిపారు. ఆర్. ఎన్. ఆర్. 15048 రకాన్ని నవంబర్ రెండో వారం పైన నారు పోసుకొని డిసెంబర్ 15 లోపు నాట్లు వేసుకుంటే మంచి దిగుబడులు పొందవచ్చని తెలిపారు. తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ మహేశ్వర్‌రెడ్డి వరి, వేరుశనగలో చేపట్టవలసిన సమగ్ర కలుపు నివారణ చర్యల గురించి వివరించారు. యదేచ్ఛగా కలుపు మందుల వాడకంతో నేలలు నిర్జీవమై, నిస్సారమవుతాయని ఆయన హెచ్చరిం చారు. నిపుణులు సలహా మేరకే కలుపు మందులని వాడాలని ఆయన సూచించారు. శ్రీకాళహస్తి ఉద్యాన అధికారి పుష్పలత రబీ కాలంలో సాగు చేయవలసిన కూరగాయలు. పూల సాగు గురించి వివరించారు. ఇటీవల పడిన వర్షాలతో దెబ్బతిన్న కూరగాయలను కాపాడుటకు చేపట్టవలసిన చర్యలను తెలిపారు. శిక్షణ ముగింపులో గ్రామస్థాయి వ్యవసాయ సిబ్బందికి టెస్టు నిర్వహించి. ఏరీస్ సంస్థ వారు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఎడిఎ రమేష్ రెడ్డి, విజేతలను అభినందించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలన్నీ రైతులకు చేరవేసి రబీలో మంచి దిగుబడులు సాధించేలా రైతులకు సాయపడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రామస్థాయి విస్తరణ సిబ్బందితో పాటు టెక్నికల్ ఏఓ సూర్య ప్రకాశ్ రెడ్డి. శ్రీకాళహస్తి ఏఓ సుధాకర్ రెడ్డి. తొట్టంబేడు ఏఓ సురేందర్ రెడ్డి. కేవిబి పురం ఏఓ మురళి. ఏర్పేడు ఏఓ షణ్ముగం పాల్గొన్నారు.



## రెండు టూరిస్ట్ బస్సులు ఢీ : డ్రైవర్లకు గాయాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పుష్పిత్ స్టీల్ ఫ్యాక్టరీ సమీపంలో హైవేపై రెండు ఆల్ ఇండియా టూరిస్ట్ బస్సులు ఎదురెదురుగా ఢీకొనడం జరిగింది. ఈ ప్రమాద స్థలాన్ని శ్రీకాళహస్తి మోటార్ వాహన తనిఖీ అధికారి బి దామోదర్ నాయుడు స్వయంగా పరిశీలించి ప్రమాద కారణాలని గుర్తించడం జరిగింది. రాత్రిపూట వాహనాలని ఒకే లైన్లో ఎదురెదురుగా పంపుతున్నారు, అందువలన డ్రైవర్లు కన్ఫ్యూజన్ లోనై ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదంలో రెండు బస్సులు డ్రైవర్లు గాయపడ్డారు. మిగిలిన ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగలేదు. ఈ సందర్భంగా మెగా ఇంజనీరింగ్ కంపెనీ సేఫ్టీ ఆఫీసర్ తో మాట్లాడడం జరిగింది. రాత్రిపూట అన్ని వాహనాలను వీలైనంతవరకు రెండు వైపులా పంపాలని పగలు మాత్రమే పనులు చేస్తున్న కారణంగా ఎదురెదురుగా అంటే ఒకే లైన్లో పంపిన, ప్రమాదాలు నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు. మెగా కంపెనీ వారు కూడా ఈ ప్రతిపాదనకు అంగీకరించి తగిన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. అవసరమైన అన్ని దగ్గర రిఫ్లెక్టర్ ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ ప్రమాదాన్ని శ్రీకాళహస్తి డిపో మేనేజర్ బాలాజీ కూడా పరిశీలించడం జరిగింది.

## జాతీయ రహదారిపై అదుపు తప్పిన కంటైనర్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** గంగవరం మండలం బైపాస్ రోడ్డు వైఎ స్సార్ జంక్షన్ నందు శనివారం ఉదయం టి.ఎన్ రిజిస్ట్రేషన్ గల ఓ కంటైనర్ స్పీడ్ బ్రేకర్ల వద్ద అదుపుతప్పి కింద పడిపోయింది. జాతీ య రహదారిపై ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. గమనించిన స్థాని కులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు, ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు హుటాహుటిన క్రేన్ సహాయంతో కింద పడిపో యిన కంటైనర్‌ను తప్పించడంతో యధావిధిగా వాహనాలు రాకపో కలు జరిగాయి. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు గాని ప్రాణాష్టం గాని జరగలేదని పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గల ముఖ్య కారణం స్పీడ్ బ్రేకర్లను లారీ డ్రైవర్ గమనించకపోవడమే అని తెలుస్తోంది. చెన్నై బెంగళూరు జాతీయ రహదారికి సంబంధించిన నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారు స్పీడ్ బ్రేకర్లకు రంగులు వేస్తే గనుక ఇలాంటి ప్రమాదాలు మున్ముందు జరగవని స్థానికులు చర్చించుకున్నారు. ఏది ఏమైనాప్పటికీపోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీక రించారు.



## సిమెంట్ రోడ్లతో వీధులకు నూతన శోభ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ వారోత్స వాల్లో భాగంగా గ్రామీణ ప్రాం తాలలోని వీధులకు సిమెంట్ రోడ్లు మంజూరు కావడంతో వీధులు కొత్త శోభను సంతరిం చుకొనునట్లు నియోజకవర్గ టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు పోటుగారి గంగయ్య అన్నారు. శనివారం మండలంలోని మొండి వెంగనపల్లి గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లను అభివృద్ధి పరచడానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, వెదురుకుప్పం మండలం జనసేన యువజన అధ్యక్షుడు కావలి సతీష్, నాయకులు తిరుమలయ్య, హరినాథ్, జాకబ్, సుమతి, బాలాజీ, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామికి మొక్కు చెల్లించిన జనసైనికులు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ మండల అధ్యక్షులు విరు పాక్షి ఆధ్వర్యంలో జనసైనికులు శనివారం శబరిమల యాత్రలో శ్రీ అయ్యప్ప స్వామికి మొక్కు చెల్లించుకోవడం జరిగింది ఈ సందర్భంగా మండల అధ్యక్షులు విరుపాక్షి మాట్లాడుతూ జనసేన పార్టీ జాతీయ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ 2024 శాసనసభ ఎన్నికల్లో శాసనసభ్యుడుగా గెలవాలని అలాగే జనసేన పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటూ గత ఏడాది శబరిమలయ యాత్ర చేపట్టి శ్రీ అయ్యప్ప స్వామికి మొక్కుకోవడం జరిగిందన్నారు అందులో భాగంగా జనసేన పార్టీ జాతీయ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ శాసన సభ్యులుగా ఎన్నిక కావడం అలాగే కుటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టినందుకు గాను 41 రోజు అయ్యప్ప స్వామి మాల ధరించి శబరిమల యాత్ర చేపట్టి శ్రీ అయ్యప్ప స్వామికి. మొక్కు చెల్లించుకోవడం జరిగిందన్నారు అదేవిధంగా రానున్న రోజుల్లో జనసేన పార్టీ అధికారంలోకి వచ్చి మా నాయకుడు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని స్వామివారిని దర్శించుకుని వేడుకోవడం జరిగిందన్నారు శ్రీ అయ్యప్ప స్వామి ఆశీస్సులు మా నాయకుడుకు ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు ఈ కార్యక్ర మంలో జనసేన నాయకులు హరి నాయక్ బాలాజీ నాయక్ వెంకటేష్ టీవీ రమణ టిడిపి నాయకులు హరీష్ చిన్ని తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరంలో 31 మంది శస్త్ర చికిత్సలకు ఎంపిక



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని స్థానిక పిఈఎస్ ఆసుపత్రి వారి సౌజన్యంతో శనివారం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో దీర్ఘకాలిక కంటి సమస్యలు ఉన్నటువంటి వృద్ధులు, మధ్యవయస్కులు వందమంది పైగా పాల్గొన్నారు. ప్రతి నెల లయన్స్ క్లబ్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు లయన్స్ క్లబ్ అడ్వైజర్ డా.ఎ.మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న వారు తమ నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరంలో పాల్గొని ఉచిత వైద్యాన్ని అందుకుంటున్నారని, ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి పరీక్షలు నిర్వహించి ఎవరైనా కంటి శస్త్ర చికిత్సకు అర్హులవుతారు వారిని పిఇఎస్ ఆసుపత్రి వారు వారికి మెరుగైన వైద్య సేవలను అందించి వారి దీర్ఘకాలిక కంటి సమస్యలకు పరిష్కారం చెబుతున్నారని ఇంతటి మంచి కార్యక్రమానికి వారి వంతు సహాయాన్ని అందించడం తమకెంతో ఆనందంగా ఉందని వారికి లయన్స్ క్లబ్ తరపున ధన్యవాదాలు తెలిపారు. వైద్య శిబిరంలో పాల్గొన్న వందమందిలో 31 మంది శస్త్ర చికిత్సకు వైద్యులు సిఫార్సు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి తమిళరసన్ కుటుంబ సభ్యులతో భోజన ఏర్పాట్లను చేసినట్లు కుప్పం లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమ శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పీజీ సెల్వం,శివ ప్రసాద్, డా కృష్ణమూర్తి, అంజి, కుప్పం డిగ్రీ కళాశాల లియో అమిగోస్ క్లబ్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వామి వారి సేవలో విశ్రాంత డీఎస్పీ సుకుమార్



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని కోనేటి వద్ద వెలసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో శనివారం విశ్రాంత డిఎస్పి సుకుమార్ బాబు, డాక్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ మన పుంగనూరు లోని కళ్యాణ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటేతిరుమలలో కొలువుతీరిన స్వామిని దర్శించుకున్న అనుభూతి కలుగుతుందన్నారుఅనంతరం కుటుంబ సభ్యులతో కలిసి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మునీంద్ర, వెంకటేష్ స్వామి, కే సులోచన, కే నమ్రత, శ్రీనివాసులు, శ్రీనివాస్ ఆచారి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



**సూళ్లూరుపేట, 'మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట పట్టణంలోని ఆర్.టీ.సి. బస్టాండ్ ఆవరణంలో శనివారం లయన్స్ క్లబ్ అఫ్ సూళ్లూరుపేట షార్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, లయన్స్ క్లబ్ సభ్యులు ఎం శ్రీనివాసరావు, భారతి దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వారి సహాయ సహకారాలతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ ఆదిశేషారెడ్డి ,అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,కార్యదర్శి రాధాకృష్ణ రావు, ట్రెజరర్ అప్పారావు సారథ్యంలో నిర్వహించినక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై పని భారాన్ని తగ్గించండి..

**- ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు రామ్మూర్తి..**



**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులపై పని భారం ఎక్కువైందని దాని ప్రభావం విద్యార్థులపై పడుతుందని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొత్తకోట రామ్మూర్తి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఏదో ఒక సమాచారాన్ని, అతి తొందరగా ఆన్లైన్లో అప్డేట్ చేయమనడంతో, ఉపాధ్యాయులు సకాలంలో విద్యార్థులకు సిలబస్ పూర్తి చేయలేకపోతున్నారని వాపోయినరు. ఇచ్చిన సమాచారం కూడా అస్పష్టంగా ఉండడంతో ఉపాధ్యాయులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ అడిగే సమాచారాన్ని కంప్యూటర్ ఆపరేటర్ల ద్వారా, తీసుకోవడం మంచిదని, 60 సంవత్సరాల పైబడిన ఉపాధ్యాయులు, ఆన్లైన్లో మొబైల్ ద్వారా అప్లోడ్ చేయడం కష్టంగా ఉందన్నారు. ప్రభుత్వం ఇతర మార్గాల ద్వారా సమాచారాన్ని సేకరించుకోవాలని, ఉపాధ్యాయులను సక్రమంగా విద్యార్థులకు పాఠాలు చెప్పి సిలబస్ పూర్తి అయ్యేవిధంగా కేటాయించాలని ఆయన కోరారు.

## గ్రామసభలు సద్వినియోగం చేసుకోవాలి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని 24 పంచాయ తీలో ఉన్న రైతులందరూ భూ సమస్యలపై జరుగుతున్న గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోషి బాయి అన్నారు. మండలంలోని జీలపాటూరు పంచాయతీ నందు తహసీల్దార్ ద్వారకానాద్ రెడ్డి ఆదేశాలు మేరకు స్థానిక గ్రామ పంచాయతీ సర్పంచ్ కందమూడి శివకుమార్ ఆధ్వర్యంలో రీ సర్వే లో వచ్చిన భూ సమస్యలపై పరిష్కారం కార్యక్రమం నిర్వహించారు.ఇందులో సుమారు 20 మంది రైతులు తమ భూ సమస్యలపై ఫిర్యాదులు దరఖాస్తుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంతోషి బాయి మాట్లాడుతూ భూ సమస్యలు ఐదు రకాలుగా ఉన్నాయ న్నారు. అవి జాయింట్ ఫీల్డ్ విభజన, పట్టాదారు పేరు నమోదు, జాయింట్ ఫీల్డ్ మ్యుటేషన్, విస్తీర్ణం నందు వ్యత్యాసం,సర్వేనెంబర్ కొర్లేషన్ సవరణగా ఉన్నాయి.వీటి కొరకు ఫిర్యాదుదారులు దరఖాస్తుల రూపంలో అందజేయగా స్వీకరించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ పూజిత, గ్రామ రెవిన్యూ అధికారి వంశీ కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధి ... దేశానికి ప్రగతి

**- పల్లెల అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తాం...**
**మండల అధ్యక్షులు బాబు నాయుడు**



**గుడుపల్లి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని చెప్పి ఇచ్చి మాట నిలబెట్టుకునే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అడుగులు వేస్తున్నారని గుడిపల్లి మండల అధ్యక్షులు బాబు నాయుడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ అనే కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు కుప్పిగానీ పల్లి పంచాయతీ మరియు ఆగరం పంచాయతీ లో సిసి రోడ్ల నిర్మాణానికి మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బాబు నాయుడు మాట్లాడుతూ ప్రతి పల్లె లోను సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని. ప్రతి ఊరిలోను ఎక్కడ కూడా రోడ్ల లేకుండా ప్రజలు ఇబ్బంది పడకుండా చూసుకొనే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని, ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే పల్లెల్లో అభివృద్ధి జరగాలని అందుకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కష్టపడే వ్యక్తిని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ తరుపున అధ్యక్షులు బాబు నాయుడు మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్.టీ.సి.వైస్ చైర్మన్ మునిరత్నం, వెంకటేష్, మాజీ పార్టీ అధ్యక్షులు హేమంబార్ గౌడ్, ఎస్.ఆర్.చంద్ర, భానుమూర్తి, సర్పంచ్ గోపాల్, నాగరాజు నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఫ్లోరెన్స్ నైటింగేల్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**- బిసీఎన్..విద్య సంస్థల అధినేత బి.సి నాగరాజ్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నర్సింగ్ కాలేజీలో ఘనంగా బీఎస్సీ నర్సింగ్ దీపం వెలిగించే కార్యక్రమంను శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బిసీఎన్ విద్య సంస్థల అధినేత బి.సి నాగరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సింగ్ వృత్తిలో దీపం వెలిగించే కార్యక్రమం గంభీరమైన, స్ఫూర్తిదాయకమైన కార్యక్రమం అని నర్సింగ్ విద్యార్థులు తమ యూనిఫారమ్లను ధరించి, వారి కెరీర్లో సైద్ధాంతిక అభ్యాసం నుండి ఆచరణాత్మక అనువర్తనానికి పరివర్తనకు నిదర్శనమని తెలిపారు. దీపాలను వెలిగించడం జ్ఞానం యొక్క ప్రకాశాన్ని, కారుణ్య సంరక్షణకు నిబద్ధతను సూచిస్తుందిని తెలిపారు. దీపం వెలిగించే వేడుక ప్రతి నర్సు జీవితంలో ఒక శుభ సందర్భం అని, ఈ కార్యక్రమం ఫ్లోరెన్స్ నైటింగేలు గౌరవ సూచకంగా నిర్వహిస్తారన్నారు. దీపం వెలిగించే కార్యక్రమం అధికారికంగా నర్సింగ్ వృత్తిలోకి విద్యార్థుల ప్రవేశాన్ని గుర్తిస్తుంది తెలిపారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన కుప్పం కే.సి. హాస్పిటల్ డాక్టర్, డా. బాలాజీ విద్యార్థులను ఉద్దేసించి ప్రసంగిస్తూ నర్సింగ్ వృత్తిలో ప్రతి విషయాన్నీ సమగ్రంగా అర్థం చేసుకోవాలని, రోగి హృదయంలో నిరీక్షణను రేకెత్తించే చిన్నపాటి దయతో కూడిన చర్యలు చెయ్యాలిని, అది చిరునవ్వు కావచ్చు, అది ఒక రకమైన ప్రోత్సాహక పదం కావచ్చు, అది సకాలంలో సహాయం కావచ్చు, లేదా అది భుజం మీద తట్టడం లేదా ఒక క్షణం చేతులు పట్టుకోవడం కూడా కావచ్చు అని, అవి రోగిలో మానసిక ఆరోగ్యాన్ని కలుగ చేస్తుందన్నారు. ఈరోజు మీరు చేసే ఆరంభం నర్సింగ్ వృత్తి యొక్క విలువలు మరియు సంప్రదాయాలను గౌరవించడానికి, నిలబెట్టడానికి ఎల్లప్పుడూ మిమ్మల్ని ప్రేరేపిస్తుందని తెలిపారు. నర్సింగ్ వృత్తిలో నిస్వార్థత ఉంటుందని అని ఇది "ఒక నర్సుగా, రోగులు లను వారి






కుటుంబాల ను మరియు వారి హృదయం, మనస్సు, ఆత్మ, శరీరాన్ని మందులతో పాటు సేవతో నయం చేసే అవకాశం ఉంటుందని తెలిపారు వారు మీ పేరును మరచిపోవచ్చు, కానీ మీరు వారిని ఎలా భావించారో వారు ఎప్పటికీ మరచిపోలేరని తెలిపారు.ఈ కార్యక్రమములో కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ వైస్ చైర్మన్ డా సునీల్ రాజ్ , సీఈఓ సాగర్ రాజ్ , నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీమతి విమల జోసెఫ్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి అండగా ఉంటాం



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** కలిసి చదువుకున్న స్నేహితుడు ఇటీవల మృతి చెందడంతో అతని కుటుం బాన్ని ఆర్థికంగా ఆదుకుంటా మని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోటుగారి భాస్కర్ అన్నారు. మండలం లోని గోవింద వారి పల్లి గ్రామానికి చెందిన బలరామిరెడ్డి ఇటీవల మృతి చెందారు. శనివారం మృతి చెందిన బలరాం రెడ్డితో కలిసి చదువుకున్న స్నేహితులందరూ తమ వంతు సహాయంగా ఆర్థిక సహాయాన్ని అందించడంతో మృతిని భార్యకు 71 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని డిసిసి అధ్యక్షుడు భాస్కర్ ఆధ్వర్యంలో అందజేశారు. స్నేహితుని మరణం తీరనిలోటు అని ఆయన అన్నారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. స్నేహితులందరూ కలిసి మానవతా దృక్పథంతో స్నేహితుని కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకురావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉమేష్, స్నేహితులు పాల్గొన్నారు

## వన వేణుగోపాలస్వామికి పాలాభిషేకం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి–ఆడారెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామికి శనివారం పాలాభిషేకం అత్యంత వైభవంగా జరిగింది. వన వేణుగోపాల స్వామిని ప్రత్యేకంగా అలంకరించిపూజలు చేశారు. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది.

## పల్లె పండుగతో బిపల్లెలకు మహర్దశ



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** మండలంలో పల్లె పండగ తో పల్లెలకు మహర్దశ కానుండడంతో 19 గ్రామ పంచాయతీలకు శనివారం స్థానిక నాయకులు సర్పంచ్‌లు 'అధికారులు సిసిరోడ్లుకు భూమిపూజ చేశారు. ఇందులో భాగంగా ఆభాక పంచాయతీకి రూ.15 లక్షలు, మన్నే ముత్తేరికి రూ.10 లక్షలు మంజూరు చేశారు. అనంతరం టీడీపీ మండల కార్యదర్శి పాకం వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజా సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు, గ్రామీణ ప్రాంతాల్లోని హరిజన, గిరిజన కాలనీల్లో సిమెంట్ రోడ్లు నిర్మాణానికి డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ 'ఇన్చార్జ్ సుబ్రమణ్యం సహకారంతో ప్రతి పల్లెపండగ పేరుతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పంచాయితీ సర్పంచలు ఎద్దల చిన్నరాజా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** పల్లె పండుగ కార్యక్రమంలో కార్వేటి నగరం గ్రామ పంచాయతీలో రూ.64 లక్షలతో సిమెంటు రోడ్డు నిర్మాణానికి స్థానిక సర్పంచ్ ధనంజయ వర్మ భూమి పూజ చేశారు. పనులకు ప్రజా ప్రతినిధులు, బి సీ సెల్ నాయకుడు రవి యాదవ్, జగన్నాథం సందని పంచాయతీ కార్యదర్శి నాగరత్నమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

# సాక్షి దినపత్రికపై పరువు నష్టం దావా

### కోర్టును ఆశ్రయించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ తెలిపిన విధంగా కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా తప్పుడు రాతలు రాసిన వారిపై చట్టపరంగా శిక్ష పడాలని చంద్రగిరి ఎమ్మెల్యే న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. చట్టంలోని సెక్షన్ 353 చట్టంలోని సెక్షన్ 15ల కింద కేసు నమోదు చేసి నిందితులను విచారించి శిక్షించవలసినదిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కోర్టును ఆశ్రయించారు. విచారణలో భాగంగా నేడు కోర్టుకు వచ్చి సత్య ప్రమాణం చేసి తప్పుడు కథనాలను ఆదారాలతో పాటు కోర్టుకు అందించారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ నా నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట కోసం, చేసిన వాగ్దానం కోసం ప్రజాసేవకుడనై పని చేస్తున్నాను. ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి తిరుగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నాను. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులను గెలిచిన వారం నుండి ప్రారంభించడం జరిగిందన్నారు. కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా పార్టీలకు అతీతంగా పనిచేస్తున్నాను. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గత పది సంవత్సరాలుగా చేయలేని అభివృద్ధి పనులను గెలిచిన నెల రోజుల లోపే నియోజకవర్గంలోని ప్రధాన రహదారుల రోడ్లు వేసి ప్రజల చేత శభాష్ అనిపించుకున్నాను. లోకల్ బస్సులను ఆర్టీసీ అధికారులతో మాట్లాడి పునః ప్రారంభించాను. గోవింద ధామంకు పనులు ప్రారంభించాను. కొన్ని అభివృద్ధి పనులు పూర్తి అయినప్పటికీ మరికొన్ని పనులు ప్రారంభ దశలో ఉన్నాయి. నిష్పక్షపాతంగా ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఉద్యోగుల బదిలీలు జరిగాయి. నాకు వస్తున్న ఆదరణ అభిమానాన్ని చూసి తట్టుకోలేక మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అతని కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు కలిసి సోషల్ మీడియా వేదికగా నాపై, నా కుటుంబ సభ్యులపై ఏటువంటి ఆధారాలు లేని తప్పుడు వార్తలను పోస్ట్ చేస్తున్నారు. వారి అనుకూల వాదులు ఆ సమాచారాన్ని మరిన్ని గ్రూపులలో షేర్ చేస్తున్నారు. పత్రికలు ఏవైనప్పటికీ పాత్రికేయ మిత్రులకు నేనెప్పుడూ సముచిత స్థానం కల్పించాను. అయినప్పటికీ సాక్షి దినపత్రికలో గడచిన 4 నెలల్లో నాపై, నా కుటుంబ సభ్యులపై తప్పుడు వార్తలను ప్రచురించారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అను నేను తిరుపతి మొదటి అదనపు సివిల్ కోర్టును ఆశ్రయించి సాక్షి పత్రికపై పరువు నష్టం దావా కేసు నమోదు చేయడం జరిగింది. తిరుపతి మొదటి అదనపు సివిల్ కోర్టు జడ్జి ముందు నిలబడి సత్యప్రమాణం చేసి వాస్తవాలను జడ్జి ముందు ఉంచడం జరిగిందన్నారు. గౌరవ జడ్జిగారు 26వ తేదీకి కేసును వాయిదా వేశారు.

అధికారం, పదవి చేతుల్లో ఉన్నప్పటికీ ఎన్నడూ కూడా కక్షపూరితమైన రాజకీయాలకి తావు లేకుండా పార్టీలకతీతంగా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నానని అన్నారు. గత ప్రభుత్వంలో పాలకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని చంద్రగిరి నియోజకవర్గంలో ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టడం, ప్రశ్నించిన వారిని కొట్టడం ఎన్నడు లేని విధంగా మహిళలపై కూడా తప్పుడు కేసులు పెట్టడం జరిగిందన్నారు. నేను ఎక్కడ కూడా కక్షపూరిత రాజకీయాలు చేయలేదని చెప్పారు. ప్రజలు వాస్తవ అవాస్తవాలను తెలుసుకొని నాకు సహకరించిన నియోజకవర్గ ప్రజలకు నేనెప్పుడూ రుణపడి ఉంటాను అని పులివర్తి నాని అన్నారు.

### పులివర్తి నానిని నాయకులతో పాటు పలువురు అభినందించారు

మండల నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉన్నదంతా దోచేయ్.. దోచుకున్నదంతా దాచేయ్.. అనే విధంగా ప్రజల వద్ద నుంచి భయపెట్టి దోచుకున్నారు. నియోజకవర్గంలోని ప్రకృతి వనరులు వాగులు, వంకలు, కొండలు, గుట్టలు సైతం చదును చేసి దోచుకున్నారు. అక్రమ సంపాదనే లక్ష్యంగా కార్యకర్తలను రెచ్చగొట్టి ప్రశ్నించిన వారిపై దాడిచేసి తప్పుడు కేసులు బనాయించి ప్రభుత్వ కార్యాలయాలలో మామూలు వసూలు చేసి సుమారు రూ.5వేల కోట్లకుపైగా అక్రమంగా సంపాదించారన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కార్యకర్తలు ఆవేశపడ్డప్పటికీ అభివృద్ధి లక్ష్యంగా రక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా పనిచేయాలని నిష్పక్షపాతంగా వ్యవహరించాలని నాని తెలిపారు. వివాదాలకు తావు లేకుండా అధికారం, పదవి చేతిలో ఉన్నప్పటికీ ఎమ్మెల్యే కోర్టును ఆశ్రయించడంపై నాయకులు, కార్యకర్తలు ప్రశంసల వర్షం కురిపించారు.

# ప్రభుత్వ నిబంధనల మేరకు సఫాయి కరంచారిలకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

### సఫాయి కరంచారి కమిషన్ చైర్మన్ ఎం.వెంకటేశన్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న సఫాయి కర్మచారిలకు ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సఫాయి కరంచారి కమిషన్ చైర్మన్ ఎం.వెంకటేశన్ అన్నారు. శనివారం తిరుపతి నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో కమిషనర్ ఎన్.మౌర్య ఆధ్వర్యంలో సఫాయి కరంచారిల సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సఫాయి కరంచారి చైర్మన్ వెంకటేశన్



మాట్లాడుతూ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు జీతభత్యాలు ఏమేరకు చెల్లిస్తున్నారు. ఎటువంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు అనే విషయాలను కార్మికులను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య కార్మికులకు ప్రతినెల సరైన సమయంలో జీతాలు ఇచ్చేలా చూడాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ వంటి వాటి గురించి కార్మికులు అందరికీ అవగాహన కల్పించాలని అన్నారు. తరచూ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. లీడ్ బ్యాంకర్లతో చర్చించి ఎటువంటి పూచీకత్తు లేకుండా కార్మికులకు రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులకు ఎటువంటి సమస్యలు ఉన్నా కమిషనర్ ను కలసి తెలపాలని, లేకుంటే తనకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని చైర్మన్ అన్నారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ తిరుపతి నగరపాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికులందరికీ అన్ని సౌకర్యాలు చట్టబద్ధంగా కల్పిస్తున్నామని అందులో ఎటువంటి అలసత్వం లేదని, మాస్టర్ గదులు తక్కువగా ఉన్నాయని, స్థల పరిశీలన చేసి త్వరలోనే వాటిని ఏర్పాటు చేస్తామన్నారు. పనిచేసే ప్రదేశాల్లో మహిళలకి ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా మహిళా అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశామని చెప్పారు. మహిళల కోసం ప్రత్యేక గదులు కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కార్మికులకు కావాల్సిన యూనిఫాం, చెప్పులు, రక్షణ కవచాలు



అందిస్తున్నామని చెప్పారు. విధుల్లో పాటించాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పిస్తూ, వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, తుడా కార్యదర్శి వెంకట నారాయణ, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, తుడా సెక్రటరీ రాధిక, మేనేజర్ హసీమ్, శానిటరీ సూపర్ వైజర్స్ చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు.

# ఉదయం 11.35 అయినా తెరుచుకోని ఓగు గ్రామ సచివాలయం

### వి.కోట మండలం ఓగు పంచాయతీ గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసిన ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు

### ఉద్యోగాలు ఇస్తే...బాధ్యత లేకుండా... జవాబుదారీ లేకుండా ఉద్యోగాలకు దుమ్ము కొడుతున్నారు

### అవాక్కైనా జడ్పీ చైర్మన్

**వి.కోట, మెజర్‌న్యూస్:** మండలంలో ఈ మధ్యకాలంలో పలు సచివాలయం సందర్శించిన ఏ ఒక్క సచివాలయం కూడా 11:30 గంటలకు కూడా తలుపులు తెరుచుకోలేని పరిస్థితుల్లో ఉన్నాయి. అసలు సచివాలయ ఉద్యోగస్తులు ఉన్నారా లేదా? ఓగు సచివాలయం సందర్శించి సచివాలయాల సిబ్బంది లేక బయట వేచి ఉన్న ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అనంతరం స్థానిక ఎంపీడీఓకి ఫోన్ ద్వారా సమాచారం అందించి సచివాలయ ఉద్యోగులు ఎక్కడికెళ్లారు, ఎందువల్ల సచివాలయం తాళాలు ఓపెన్ చేయలేదని వివరణ కోరారు. వెంటనే అందుబాటులో లేని ఉద్యోగస్తులకి




నోటీసులు పంపాలని తెలియజేశారు..నూతన వ్యవస్థని రూపొందించి కొత్త ఉద్యోగాలు సృష్టించి, ఉద్యోగాల కోసం ఎదురుచూసిన నిరుద్యోగులకు...ఉద్యోగాలు ఇస్తే... బాధ్యత లేకుండా, జవాబుదారీ లేకుండా... వ్యవహరిస్తున్నారు సచివాలయ ఉద్యోగులు. ఇటీవల కాలంలో ఉద్యోగం అంటే టైంపాస్ చేయటం అనుకుంటున్నారు. నిర్దేశించిన కాలంలో విధులకు హాజరుకాకుండా తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ ప్రజాధనాని కి ఎసురు పెడుతున్నారు. నెల గడిసి పోవాలి, ఖాతా నిండిపోవాలి. ప్రజా ఖజానాకు కన్నం పడాలి, ప్రజలు అవస్థలు పడాలి, పాలకుల ఉదాసీన వైఖరితో ప్రజాధనం వృథా అవుతోంది. విధులు అందించాల్సిన సేవల పట్ల నిర్లక్ష్యం వహించే ఉద్యోగులను తక్షణం ఉద్యోగం నుంచి తొలగించాలి. ఉద్యోగంలో చేరిన కాలం నుంచి నిర్ల క్ష్యంగా వహించిన కాలం దాకా తీసు కున్న జీతాలను తిరిగి వెనక్కి ఇవ్వాలి. ఇలాంటి చట్టాన్ని పాలకులు తీసుకు రావాలి. అప్పుడే ఉద్యోగుల్లో జవాబుదారి తనం ఉంటుంది. ప్రజాధనానికి విలువ ఉంటుంది. ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది. వీరిపైన కలెక్టర్ వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు, 4.ఎర్రవారి పాలెం

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## 22 ప్రభుత్వ ఐటిఐలో జాబ్ మేళా

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న ప్రభుత్వ ఐటిఐ పారిశ్రామిక శిక్షణ సంస్థ ఈ నెల 22న జాబ్ మేళా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ గణేష్ ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో పాల్గొనేవారు కనీసం విద్యార్హత 10వ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ పాసర్ ఫైల్ 18 నుంచి 35 సంవత్సరాలు వయసు కలిగిన యువతీ యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చు అన్నారు. వివరాలకు 8142509017 సంప్రదించాలన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో కృత్తిక పూజలు



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో కృత్తిక సందర్భంగా ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చౌడేపల్లిలో అండర్ 17 కబడ్డి జిల్లా జట్లు ఎంపిక



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో భాగంగా అండర్ 17 ఇయర్స్ బాలబాలికల కబడ్డీ పోటీలు మరియు చిత్తూరు జిల్లా జట్టు ఎంపిక చేశారు. ఇందులో ప్రభుత్వ జూనియర్ కళాశాల చంద్రగిరికి చెందిన యస్. సందీప్,శ్రీ చైతన్య రామాపురంకు చెందిన తిరుమలేష్ యాదవ్,యం.జే.పి.ఎ.పి సదుంకు చెందిన మహేంద్ర నాయుడు,యస్.వి డిఫెన్స్ తిరుపతి కి చెందిన మనోజ్,జిల్లా పరిషత్ కొలమాసనపల్లి కి చెందిన నిరంజన్,యస్.ఆర్.యస్ హైస్కూల్ పుత్తూరు కు చెందిన జాన్ పీటర్,మదర్ థెరిసా జూనియర్ కాలేజ్ పలమనేరు కు చెందిన చరన్,పి.సి.యన్ నగిరి కి చెందిన సంజయ్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దొడ్డిపల్లి కి చెందిన దర్శన్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌడేపల్లి కి చెందిన శివకేశవ్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సదుం కు చెందిన సృజిత్ కుమార్,గర్నమెంట్ హైస్కూల్ నాగలాపురం కు చెందిన జోయల్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పుదిపట్లకు చెందిన కిరణ్ కుమార్ రెడ్డి,యం.జే.పి తంబళ్ళ పల్లికి చెందిన గణేష్,యస్.జి.యస్ తిరుపతి కి చెందిన తిరుమల ఎన్నికైనట్లు ఆర్గనైజింగ్ సెకరెట్రీ వసంతవాణి తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత చౌడేపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి నాగరాజ రెడ్డి మరియు స్కూల్ మేనేజ్మెంట్ చైర్మన్ సుధాకర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నట్టల నివారణ మందుల పంపిణీ



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలం లోని దిగువపల్లి గ్రామపంచాయతీ లో గొర్రెలకు,మేకలకు నట్టల నివారణ మందులను త్రాపించడం జరిగింది. పశు వైద్యాధికారి దినేష్ రెడ్డి ఆధ్వర్యం లో నులిపులుగుల నివారణకు మందులు పంపిణీచేశారు. ఇప్పుడు మొదటి సారి వేశామని,ఇరవై రోజుల తర్వాత ఇంకో సారి త్రాపించాలని,అప్పుడు జివాలు బాగా వృద్ధి చెందుతాయని ఆయన అన్నారు. సుమారు 300గొర్రెలకు 100మేకలకు మందులు పంపిణీ చేసినట్లు వారు తెలియజేశారు.

## మృతుల కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలి: రాజేష్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** పిడుగుపాటుకు గురై మృతి చెందిన రామయ్య, సుబ్రమణి కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని సత్యవేడు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నూక తోటి రాజేష్ డిమాండ్ చేశారు. పిచ్చాటూరు మండలం హనుమంతపురం ఏ ఏ డబ్ల్యూ కు చెందిన రామయ్య, సుబ్రమణి శుక్రవారం పిడుగుపాటుకు గురై మృతి చెందడంతో రాజేష్ మృతదేహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. పొట్టకూటికోసం కూలి పనులకు వెళ్లి పిడుగుపాటుకు గురై మృతి చెందడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని ఆయన కోరారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చేకూర్చారు రాజేష్ వెంట వైసీపీ నాయకులు హరిచంద్ర రెడ్డి, భూపతి, రిప్పు సుధాకర్, మురళిలు ఉన్నారు.



# విద్యాశాఖపై మండిపడ్డ ప్రజా ప్రతినిధులు



**పెద్దపంజాణి, మేజర్న్యూస్:** మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ రెడ్డప్ప అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారుల పని తీరుపై మండల ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. మండలంలో జరుగుతున్న ప్రభుత్వ పథకాల అమలుపై శాఖల వారీగా సంబందిత అధికారులు వివరించారు. పలు శాఖల పనితీరుపై చర్చించిన అనంతరం మండలంలో విద్యాశాఖ అధికారులు ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కేవలం ఉన్నత పాఠశాల పర్యవేక్షణకే పరిమితమౌతున్నారని వీరప్పల్లి ఎంపిటిసి సుబ్రమణ్యం సమావేశంలో ప్రశ్నించారు. తుర్లపల్లి, నగిరేపల్లి గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు లేక పోవడంతో మూసివేత దిశగా ఉన్నా పెద్దపంజాణి మండలం ఇద్దరు విద్యాశాఖ అధికారులు కనీసం సంబందిత గ్రామాల్లో తల్లిదండ్రులకు అవగాహన కల్పించలేకపోవడం దురదృష్టకరమన్నారు. అనంతరం మండల విద్యాశాధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లల తల్లితండ్రులు ప్రైవేట్ పాఠశాలలో చేరుస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ బడుల్లో చేర్పించేందుకు అధికారులు కృషి చేయవచ్చుని ఎందుకు ఇలా నిర్లక్ష్యం వహిస్తున్నారని అధికారులను ప్రజా ప్రతినిధుల నిలదీశారు. ప్రభుత్వ బడులు ఒకసారి మూతపడితే తర్వాత పేద పిల్లలంతా చదువుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ఎందుకు కృషి చేయలేదని, మండలంలో డ్రాపౌట్స్ నియంత్రణ, పాఠశాలల వరిశీలన సక్రమంగా జరగలేదని వీరప్పల్లి ఎంపీటీసీ ఆరోపించారు. ఎంఈఓలు జిల్లా పరిషత్, ఉన్నత పాఠశాలల్లో మాత్రం మధ్యాహ్నం భోజన పథకాన్ని తనిఖీ చేస్తున్నారు కానీ ప్రాథమిక విద్యను బలోపేతం చేయడంలో విఫలమౌతున్నారన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యను బలోపేతం చేస్తేనే ప్రాథమికోన్నత, ఉన్నత విద్యకు విద్యార్థులు హాజరవుతారన్న విషయాన్ని మండల స్థాయి అధికారులు మరిచిపోయారని ప్రజా ప్రతినిధులు విమర్శించారు. పెద్దారికుంట పాఠశాలలో ఉపాధ్యాయులు సక్రమంగా విధులకు హాజరు కాలేదని, ఈ విషయంపై ఎంఈఓ దృష్టికి తీసుకువచ్చినా స్పందన లేదని సర్పంచ్ భాస్కర్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై స్పందించిన ఎంఈఓలు సంబంధిత పాఠశాలను పర్యవేక్షిస్తామని ఉపాధ్యాయులు విధులకు హాజరు కాకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తుర్లపల్లి, నగిరేపల్లి పాఠశాలలు మూతపడకుండా విద్యార్థులను చేర్పించే విధంగా చర్యలు తీసుకుంటామని దీనికి స్థానిక ప్రజాప్రతినిధులు,విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజీ, పలు శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సూళ్లూరుపేటలో పశువులకు నిలయంగా రోడ్లు

### - పట్టించు కోని యజమానులు

**సూళ్లూరుపేట, మేజర్న్యూస్:** పట్టణంలో పశువులకు నిలయంగా వాహనాలు 'పాదాచారులు 'తిరి గే రోడ్లు సూళ్లూరుపేట పట్టణ ప్రాంతం నిలయంగా మారింది. ఆవుల మందలను అదుపు చేసేవారు లేరు. వాటి యజమానులు పట్టించు కోరు ఇటు మున్సిపాలిటి అధికారులు పలు మార్లు పశువుల యొక్క యజమానులను



హెచ్చరించిన 'పట్టించుకోని యజమానులు. దీంతో పట్టణంలో ఎక్కబడితే అక్కడ ఆవుల మందలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజా జీవనానికి ఆటంకం కలిగిస్తున్నాయి. పట్టణ పురవీధుల్లో తిరిగే ఆవుల సంఖ్య రోజు రోజుకి పెరిగి పోతున్నాయి, ప్రధాన రోడ్ల పైన ఈ ఆవులు అడ్డుగా పడుకోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారడమే కాకుండా కొన్ని సందర్భాలలో వాహన దారుల పైకి దూకుతున్నాయి. ఇళ్ల ముందు పెంచుకున్న మొక్కలను ఆవులు ద్వంసం చేస్తున్నాయి. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులు ఆవులను అదుపు చేయడం కోసం విశ్వప్రయత్నాలు చేసి మానుకున్నారు. ఆవుల పట్టి స్థానికంగా ఉన్న గోశాలలో వీటిని అప్పగించాలనికున్నారు. కానీ దానికి గోశాల వారు ఒప్పుకోకపోవడంతో, మాజీ చెంగాళమ్మ ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్ర రెడ్డి ఊరు లో ఆయనకు ఉన్న పశువుల మందలో వదలాలని అనుకున్నారు. కానీ ఇది కార్యరూపం దాల్చక పోవడంతో ఆవుల సమస్య అలాగే ఉంది. పట్టణంలో ఆవులను అదుపు చేయడానికి వెంటనే చెర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## చెట్లు పెంపుతో ప్రకృతిని పరిరక్షిద్దాం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు ఒక చెట్టును నాటి ప్రకృతిని పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని ఎస్వి యు రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు పిలుపునిచ్చారు. ప్రతి మూడో శనివారం యూనివర్సిటీలో క్లీన్ అండ్ గ్రీన్ లో భాగంగా మంగళవారం యూనివర్సిటీలోని వివిధ ప్రాంతాలలో ఎన్ఎస్-ఎస్ బ్యూరో, ఇంజనీరింగ్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో చెట్ల నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రిజిస్టర్ ఆచార్య భూపతి నాయుడు ముఖ్యఅతిథిగా విచ్చేసి యూనివర్సిటీలోని వామన రావు భవనం వద్ద చెట్లును నాటారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తులను తట్టుకొని నిలబడాలన్న, మానవజాతికి మేలు జరగాలన్నా గణనీయంగా తగ్గిన చెట్లను అదే స్థాయిలో మనమందరం చెట్లును పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమాజంలో పౌరులుగా విద్యార్థులందరూ ఈ కార్యక్రమాన్ని మద్దతుగా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు వర్సిటీలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ప్రిన్సిపాల్స్ ఆచార్య తులసీ రామకృష్ణారెడ్డి, ఆచార్య సుధారాణి, డీన్ ఆచార్య చంద్రాయుడు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు ఆచార్య దామోదరం డాక్టర్ హరికృష్ణ, కల్చరల్ కోఆర్డినేటర్ డా?పత్తిపాటి వివేక్, ఇంజనీర్ తాండవ కృష్ణ పాల్గొన్నారు.



## అవార్డ్స్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో

# వాక్ ఫర్ ఫ్రీడమ్

**ఐరాల, మేజర్ న్యూస్:** అవార్డ్స్ స్వచ్ఛంధ సేవ సంస్థ ఆధ్వర్యంలో వాక్ ఫర్ ఫ్రీడమ్ అనే సందేశంతో పూతలపట్టు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం రాష్ట్రంలో, దేశంలో, ప్రపంచం మొత్తం గా మానవ అక్రమ రవాణా జరుగుతుందని (హ్యూమన్ ట్రాన్స్పరిన్) అవగాహన ర్యాలీ నిర్వించనున్నట్లు అవార్డ్స్ సంస్థ డైరెక్టర్ రవి కుమార్ తెలిపారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ నేటికీ మానవ అక్రమ రవాణా జరుగుతుందని దానిని ఆపడానికి ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాలి. అయితే ఇలాంటి అవగాహన ర్యాలీ వలన మనమందరం అవగాహన పెంచుకొని అక్రమ రవాణా నిర్మూలించడానికి కృషి చేయాలని కోరారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 19వ తేది వాక్ ఫర్ ఫ్రీడమ్ అనే అవగాహన కార్యక్రమం గత పది సంవత్సరాలుగా ప్రపంచ దేశాల్లో నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎస్ఐ రమణారావు, రీడ్స్ సంస్థ మాజీ కో ఆర్డినేటర్ రాజేంద్ర అవార్డ్స్ సంస్థ. కో ఫౌండర్ వినోద్ కుమార్ ,వైస్ చైర్మన్ లావణ్య , సెక్రెటరీ చిరంజీవి, పి.వెంకటేష్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ వి.రమేష్ , యన్ యస్ యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి వి సత్యనారాయణ , లెక్చరర్స్ శివకుమార్, గోవిందన్, మమత ,శ్యామల, విద్యార్థులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు కార్యక్రమంలో పాల్గొన వారికి సర్టిఫికెట్ మరియు టీ షర్ట్స్ అందజేయడం జరిగింది.

## రాజీవ్ నగర్‌లో వర్షపు నీరు మళ్లింపు -వీఆర్వో

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్ వీఆర్వో విజయ్ కుమార్ రాజీవ్ నగర్‌లో జగనన్న కాలనీ లో నివాసముంటున్న ఒక ముస్లిం కుటుంబం వరుసగా కురుస్తున్న వర్షాలు కారణంగా జలదిగ్బంధం లో చిక్కుకున్నారు. ఈ విషయాన్ని వారు వీడియో తీసి సాంఘిక మాధ్యమాలలో పెట్టడం ద్వారా తెలుసు కున్న రెవెన్యూ డిపార్ట్మెంట్ వారి తరపున వీఆర్వో విజయ్ కుమార్ తక్షణమే స్పందించి



అక్కడికి చేరుకొని జెసిబి సహాయంతో అక్కడ ఉన్న నీటి ప్రవాహాన్ని మరోవైపు మరలించడం జరిగింది. తద్వారా బాధితులు కుటుంబాలకు సమస్య పరిష్కారం జరిగింది. తక్షణమే వారి సమస్యను పరిష్కరించిన పరిష్కరించడం జరిగింది. ఏదైనా సమస్యలు మాకు తెలియజేసిన యెడల మేము మా సిబ్బందితో కలిసి ప్రజలకు అందుబాటులో ఉంటామని.. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజలకు సేవ చేయడానికి మా డిపార్ట్మెంట్ మొత్తం సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. మీకు ఏ సమస్య ఉన్నా మా దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తామని విఆర్ఓ తెలిపారు.

## స్వర్ణాంధ్ర 2047 తిరుపతి జిల్లా విజన్ డాక్యుమెంట్ తయారీ

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ తయారీ నేపథ్యంలో జిల్లా గ్రోత్ రేట్ 15 శాతం పైన ఉండేలా గ్రోత్ ఇంజన్లతో ఆచరణాత్మక జిల్లా ప్రణాళికలు తయారీలో ఐఐటీ ఐజర్ తిరుపతి తదితర ప్రముఖ యూనివర్సిటీల, పలువురు సబ్జెక్ట్ నిష్ణాతుల సలహాలు సూచనలు ఎంతో అమూల్యమైనవి అని ఫలవంతమైన జిల్లా విజన్ డాక్యుమెంట్ తయారీకి ఎంతగానో ఉపయోగ పడతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం ఏర్పేడు సమీపంలోని ఐఐటి తిరుపతి కాన్ఫరెన్స్ హాల్ నందు ఐఐటీ డైరెక్టర్ సత్యనారాయణ, తదితర యూనివర్సిటీల సబ్జెక్ట్ నిపుణులతో స్వర్ణాంధ్ర 2047 తిరుపతి జిల్లా విజన్ డాక్యుమెంట్ తయారీ పై కన్సల్టేటివ్ వర్క్ షాప్ ను నిర్వహించి కలెక్టర్ జెసి శుభం బన్సల్, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొని మేధో మథనం నిర్వహించారు. జిల్లా గ్రోత్ రేట్ 15 శాతానికి తగ్గకుండా మన జిల్లా పొటెన్షియల్ గ్రోత్ రేట్ ఉండేలా పలు అంశాలపైన పర్యాటక ఆతిథ్య రంగం, విద్యా, పరిశ్రమలు, మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్ ప్రమోషన్, ఎలక్ట్రానిక్ హబ్‌గా, ఇన్ఫ్రాస్ట్రక్చర్, లిథియం బ్యాటరీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, జిల్లాలోని వెంకటగిరి చీరలు, శ్రీకాళహస్తి కలంకారీ ఎంతగానో ప్రసిద్ధి చెందినవని తదితర అంశాలపై నిపుణులు ఇచ్చిన సలహాలు పూర్తి స్థాయిలో ఆచరణాత్మక జిల్లా విజన్ డాక్యుమెంట్ తయారీకిఎంతగానో ఉపయోగ పడతాయని కలెక్టర్ తెలిపారు. మైస్ టూరిజం, స్పిరిచువల్ టూరిజం, లీజర్ టూరిజం, జిల్లాలోని ట్రెక్కింగ్, జలపాతాలు, పులికాట్ లేక్, పులికాట్ బర్డ్ అభయారణ్యంలో ఫ్లెమింగో పక్షులు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి అని, నేలపట్టు అభయారణ్యం గ్రే ఫెలికాన్ తదితర వలస పక్షులు ప్రకృతి ప్రేమికులకు కనువిందు చేస్తున్నాయని, ఇరకం దీవి, హిస్టారికల్ చంద్రగిరి కోట వంటివి పర్యాటకంగా ఎంతగానో మెరుగైన అవకాశాలు ఉన్నాయన్నారు. పలువురు నిపుణులు పైఅంశాలపై మాట్లాడుతూ ప్రొడక్ట్స్ తయారు చేసిన వాటికి మార్కెటింగ్ లింకేజెస్ ఉండాలని సూచించారు. జిల్లా వెబ్సైట్‌లో పూర్తి సమాచారం అందుబాటులో ఉండేలా చూడాలని సూచించిన మేరకు మరింత అభివృద్ధి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఆతిథ్య రంగంలో కూడా మంచి సేఫ్ హోటల్స్, ప్రభుత్వ పర్యాటక శాఖ అనుబంధంతో ఉంటూ వివరాలు వెబ్సైట్‌లో అందుబాటులో ఉంటే బాగుం టుందని వారు సూచించారు. అలాగే రైతులకు వ్యవసాయ మెలకువలపై క్షేత్ర స్థాయిలో అందేలా చూస్తే మంచి ఫలితాలు ఉంటాయని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయంపై పూర్తి స్థాయిలో రైతులకు అవగాహన కల్పిస్తూ వారికి వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉంటూ సూచనలు సలహాలు అందిస్తున్నారన్నారు. డైరెక్టర్ ఐఐటి మాట్లాడుతు పరిశ్రమల అవసరాలకు సరిపడా టెక్నికల్ నైపుణ్యం ఎందులో అవసంెమో వాటిని గుర్తించి అందులో నిపుణులను తయారు చేసేలా ఆ మేరకు కాలేజీలకు పరిశ్రమలకు లింకేజెస్ అవసరం అని అభిప్రాయపడ్డారు. స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల ద్వారా పరిశ్రమల అవసరాల మేరకు నిపుణులను తయారు చేయాల్సి ఉంటుందని సూచిం చారు. అలాగే గ్రామాలు, విద్యా సంస్థలకు లింకేజ్ చేయడం ద్వారా చాలా ఉపయోగం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఐఐటి అరవింద్ కుమార్ పాండే, రాహుల్ సిరోహి, చంద్రశేఖర్, హేమంత్ కుమార్, ఉమాశంకర్, సత్య సిఎఓ క్రియా యూనివర్సిటీ, నాగరాజు రామారావు విసి మోహన్‌బాబు యూనివర్సిటీ, వైస్ ఛాన్సలర్ శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ ఉమా, అప్పారావు విసి ఎస్వీ యూనివర్సిటీ, డైరెక్టర్ ఐజర్,అనిల్ కుమార్ ఎస్ఆర్సి ఐఐటి, బలరామన్ ఐఐటీ, ఎస్పిఎంవివి రిజిస్ట్రార్ రజని, డైరెక్టర్ ఐక్యూఎసి త్రిపుర సుందరి, కే త్రిపాఠి ఐఐటి, ఆర్డీఓ శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా ప్రణాళికా అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి, జోనల్ మేనేజర్ ఏపీఐఐసి చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

## ప్రవీణ్ మృతికి టిడిపి నేతల సంతాపం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుమల కేశవుల కుమారుడు రామాయణం ప్రవీణ్ శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ, మాజీ మంత్రి పనబాకలక్ష్మి శనివారం కొర్లగుంటలోని వారి నివాసానికి చేరుకొని ప్రవీణ్ పార్థివదేహానికి పూలమాలవేసి నివా ళులర్పించారు. కేశవులను వారి కుటుంబ



సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. 10వ వార్డు అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, 11వవార్డు యూనిట్ ఇన్చార్జి బాలసుబ్రమణ్యం రెడ్డి, పసుపులేటి శ్రీనివాసులు, ఐటిడిపి అధ్యక్షులు ముని చంద్ర నివాళు లర్పించిన వారిలో ఉన్నారు.

## స్విమ్స్‌లో పారిశుద్ధ్య నిర్వహణ భేష్

### జాతీయ సఫాయీ కర్మచారీ కమిషన్ చైర్మన్ ఎం.వెంకటేశన్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) హాస్పిటల్ ను శనివారం సాయంత్రం 5 గంటలకు జాతీయ సఫాయీ కర్మచారీ కమిషన్ చైర్మన్ ఎం. వెంకటేశన్ గారు స్విమ్స్ ను సందర్శించారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా? ఆర్.వి.కుమార్, జాతీయ సఫాయి కర్మచారి. కమిషన్ చైర్మన్ వెంకటేశన్‌కి స్వాగతం పలికారు, స్విమ్స్‌లో సఫాయీ కార్మికు లకు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. పద్మావతి మహిళా వైద్య కళాశాల లెక్చర్ గ్యాలరీ-1లో జరిగిన ఈ కార్యక్రమంలో కమిషన్ చైర్మన్, స్విమ్స్ అధికారులు. సఫాయీ కార్మికులు, కర్మచారీ సంఘం నాయకులతో సమావేశమై సఫాయీ కార్మికులకు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇఎస్ఐ, పిఎఫ్ కార్డులు ఇచ్చారా? జీతాలు సక్రమంగా చెల్లిస్తున్నారా? తదితర విషయాలను కార్మికులను అడిగి విచారించారు. వృత్తిపరంగా వారు ఎదుర్కొంటున్న సమస్య లపై ఆరా తీశారు. తమకు ఇక్కడ ఎలాంటి. ఇబ్బందులు, సమస్యలు లేవని వారు పేర్కొన్నారు. అధికారుల నుండి తమకు ఎలాంటి ఒత్తిళ్లు, ఇబ్బందులు లేవని వారు చెప్పారు. స్విమ్స్ కార్మికుల సంక్షేమానికి చేపడుతున్న చర్యల పట్ల కమీషన్ చైర్మన్ వెంకటేషన్ సంతృప్తి వ్యక్తం చేసి, మరిన్ని మెరుగైన సేవలు అందించాలని సూచించారు. సఫాయీ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఆయన వివరించి అని సక్రమంగా అమలు జరిగేలా చూడా లని అధికారులకు సూచించారు. స్విమ్స్ ఆస్పత్రి కళాశాల, పరిసరాలలో పారిశుధ్య నిర్వహణ బాగుందని చైర్మన్ మెచ్చుకున్నారు. ఇందులో భాగంగా కార్మికులకు సమస్యలు వున్న యెడల తన కార్యాలయానికి 011-24648924 ద్వారా సంప్రదించాలని సూచించారు. అంతకు ముందు రూయా ఆస్పత్రిలో అధికారులు సఫాయీ కార్మికులు, కార్మిక సంఘం నాయకులతో చైర్మన్ వెంకటేశన్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్, ఆర్.ఎం.ఓ. డా.కోటిరెడ్డి, టీటీడీ శ్రీలక్ష్మి శ్రీనివాసా మ్యాన్ పవర్ కార్పొరేషన్ (టిటిడి) జనరల్ మేనేజర్ రామ్ కుమార్, టిటిడి సివిల్ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ బాలాజి, స్విమ్స్ జనరల్ మేనేజర్ బాబు, అసిస్టెంట్ డైరెక్టర్ వి.రాజశేఖర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు సఫాయి కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పల్లె పండుగతో గ్రామాలకు మహర్దశ

**ఓజిలి, మేజర్‌న్యూస్:** గ్రామాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తూ పల్లెపండుగ కార్యక్రమం ద్వారా సీసీరోడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టిందని, కూటమి ప్రభుత్వంలో గ్రామాలకు మహర్దశ ప్రారంభమవుతుందని గుర్రంకొండ ఉప సర్పంచ్ తేదేపా నాయకులు వినోద్‌కుమార్ నాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వం ఎంతోప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లెపండుగ వారోత్సవాలలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నెలవలసుబ్రహ్మణ్యం ఆదేశాల



మేరకు శనివారం మండలంలోని గుర్రంకొండ పంచాయతీ పరిధిలోని కార్జిమేడు గ్రామంలోని గిరిజన కాలనీలో ఉప సర్పంచ్ తెలుగుదేశం పార్టీ నాయకులు వినోద్‌కుమార్ నాయుడు, మాజీ సర్పంచ్ ముప్పాళ్ళ పరంధామరాజు, ఎస్సీసెల్ మండల ప్రధాన కార్యదర్శి మొద్దు చంద్ర, మందపాటి రవి ఆధ్వర్యంలో సీసీరోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఈ రోడ్లు మొత్తం మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం నిధుల క్రింద జరుగుతాయన్నారు. అనంతరం ఓజిలిమండల కేంద్రంలోని అరుంధతివాడ కాలనీలో తిరుపతి పార్లమెంట్ బీసీసెల్ కార్యవర్గ సభ్యులు వెంకటసుబ్బయ్యయాదవ్ ఆధ్వర్యంలో పల్లెపండుగ కార్యక్రమం ద్వారా సీసీరోడ్లు, ఇతర మౌలిక వసతుల భూమి పూజ చేశారు. గ్రామ కార్యదర్శి జయచంద్రా రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యకుడు నన్నూరు. వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఓజిలి వెంకటయ్య, దేవరపాటి వెంకయ్య, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఓజిలి మండలం అత్తివరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కనుమూరు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక టిడిపి నాయకులు ఎల్లు గురుమూర్తి సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఆయన వెంట సర్పంచ్ రమణయ్య, ఉపాధి హామీ సిబ్బంది,పంచా యతీ కార్యదర్శి రేణుక టిడిపి నాయకులు అనిల్ రెడ్డి,తదిత రులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు

### ప్రగతి సంస్థ కె.వి.రమణ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

దేశంలో బాల్య వివాహాలు పరిస్థితి భయంకరంగా ఉందని లెటర్ అండ్ స్పిరిట్‌లో బాల్య వివాహ చట్టాన్ని అమలు చేయడం లేదని పేర్కొంటూ స్వచ్ఛంద సేవా సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌ను ధర్మాసనం విచారించింది. బాల్య వివాహ రహిత భారత దేశం క్యాంపెయిన్‌లో సభ్యులుగా ఉన్న ఎన్జీవో సేవ కార్యకర్త నిర్మల్ గోరానా దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు విచారించింది. బాల్య వివాహం పిల్లలు హక్కులను దోచుకుం టుంది. బాల్య వివాహాలు జీవిత భాగ స్వామిని ఎంపిక చేసుకునే మైనర్‌ల స్వేచ్ఛా సంకల్పాన్ని ఉల్లంఘించడమేనని సుప్రీం కోర్టు పేర్కొంది. బాల్య వివాహాలను అరికట్టడానికి బాల్యవివాహాలు చట్టం కఠినంగా అమలు చేయడం కోసం సుప్రీం కోర్ట్ మార్గదర్శకాలను జారీ చేసింది. బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 అమలు కోసం ప్రతి జిల్లాకు బాల్య వివాహాలు నిషేధ అధికారిని నియమించాలని. నివారణ-రక్షణ-ప్రాసిక్యూషన్ వ్యూహం, సమాజఆధారిత విధానాన్ని అవలంబించాలని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్, న్యాయమూర్తులు పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. బాల్య వివాహాలు ప్రబలంగా ఉన్న ప్రాంతాలలో తప్పనిసరిగా పాఠశాల పాఠ్యాంశాల్లో దాని నివారణకు సంబంధించిన సమాచారాన్ని చేర్చాలని ఈ తీర్పులో పేర్కొన బడింది. 2030 నాటికి భారతదేశాన్ని బాల్య వివాహాలు రహిత దేశంగా మార్చడానికి వీలైనంత త్వరగా మార్గదర్శకాలను అనుసరించాలని రాష్ట్ర ప్రభుత్వా నికి విజ్ఞప్తి చేసింది. సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మిక తీర్పును స్వాగతిస్తూ మహో న్నత న్యాయస్థానానికి ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి.రమణ కృతజ్ఞతలు తెలియ జేశారు. ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలపై పనిచేస్తున్న మన అందరికీ ఇది చాలా ముఖ్యమైన తీర్పు మన పిల్లలను రక్షించుకోవడంలో మనం విఫలమైతే, జీవితంలో మరేదీ ముఖ్యమైనది కాదన్నారు. 2030 నాటికి బాల్య వివాహాలను అంతం చేయడానికి దేశవ్యాప్తంగా 400 కంటే ఎక్కువ జిల్లాల్లో పనిచేస్తున్న 200 పైగా ఎన్జీవోల కూటమి ప్రచారంలో ప్రగతి సంస్థ కూడా కీలక భాగస్వామి అన్నారు.